సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
శనివారం 6, ఏప్రిల్, 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్
# 117 వ జయంతి వేడుకలు



నివాళులర్పించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

2లో

# సూర్య కథనానికి స్పందన

### ఉత్పత్తి ఫుల్....వసతులు నిల్

సూర్య కథనంపై కదిలిన సింగరేణి యంత్రాంగం మూడేళ్ళ ఎదురు చూపులకు ఒక్కో అడుగు వేస్తున్నారు.పత్రికల్లో కథనాలు వస్తే తప్ప పట్టించుకోవటం లేదంటే కార్మికులపై అధికారులకు ఉన్న ప్రేమను అర్థం చేసుకోవచ్చని కార్మిక సంఘ నాయకులు మండిపడ్డారు. ఉత్పత్తి సాధనలో సత్తుపల్లి సింగరేణి కార్మికులు ముందంజలో ఉంటున్నామని ఇప్పటి నుండైనా పనులు ముమ్మరం చేసి త్వరతగతిన పూర్తి చేయాలని కోరారు.ఈ నెల 3న ఉత్పత్తి ఫుల్ ,వసతులు నిల్ అనే శీర్షికతో అయ్యగారిపేట లోని పి.వి నరసింహారావు సెంటినరీ కాలనీ.. (కొమ్మేపల్లి సింగరేణి కార్మికుల క్వార్టర్స్) కార్మికుల కష్టాలను తెలుపుతూ ప్రచురించిన కథనంతో సింగరేణి అధికారులు శరవేగంగా స్పందించి రెండు రోజులలోనే పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా కార్మికులు సూర్య పత్రికకు ప్రత్యేక దన్యవాదాలు తెలియజేశారు.



ఉత్పత్తి ఫుల్...
2లో
వసతులు నిల్
సూర్య ఎఫెక్ట్



## ర్యాండమైజేషన్ చేసినఈవీఎంలు
# నియోజకవర్గాలకు తరలింపు



2లో జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నిమిత్తం ఇవిఎం ల మొదటి విడత ర్యాండమైజేషన్ చేపట్టిన అనంతరం నియోజకవర్గ సెగ్మెంట్ల వారిగా ఇవిఎం లను స్ట్రాంగ్ రూమ్ లకు రవాణాకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరచి, ఇవిఎంల ఆన్లైన్ ర్యాండమైజేషన్ లో కేటాయించబడిన విధంగా ఆయా కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివిప్యాట్లను సెగ్మెంట్ల వారిగా వేరుచేసి, ఆయా స్ట్రాంగ్ రూమ్ లకు భద్రత నడుమ రవాణాకు చర్యలు చేపడతామన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్ జయంతి పురస్కారించుకొని
# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘన నివాళులు



2లో

**ఖమ్మం సూర్య బ్యూరో**

భారతీయ సమాజానికి బాబూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలు అపారమైనవని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి పురస్కారించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. పాత పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మహిళలకు అండగా షీ టీమ్స్ సేవలు



2లో

మహిళల భద్రత కు ప్రాదాన్యం
వేదింపులకు పాల్పడే వారిపై
కఠిన చర్యలు : సిపి ఖమ్మం
ఆపదలో తోడుగా.. మహిళలకు
అండగా పూర్తి భద్రతనిస్తున్న
ఖమ్మం కమీషనరేట్ షీ టీమ్స్
సీ పి సునీల్ దత్

## మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి





2లో

జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

# మలుపు సూచిక బోర్డుని ఢీ కొట్టిన బైక్

ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు
ప్రమాద తీవ్రతకు తెగి పడిన కాలు, వేళ్ళు
అందుబాటులోకి రాని 108 అంబులెన్సు
చికిత్స పొందుతూ ఒకరు మృతి





2లో

# మలుపు సూచిక బోర్డుని ఢీ కొట్టిన బైక్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలంలో జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాద ఘటనలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. పెనుబల్లి మండలం లంకపల్లి వద్ద జాతీయ రహదారి మలుపు వద్ద బైక్ అదుపు తప్పి రోడ్డు మలుపు సూచిక బోర్డుని ఢీ కొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. క్షతగాత్రులు కొత్త లంకపల్లి గ్రామానికి చెందిన చింతల వెంకటేశ్వర్లు, పాసం దుర్గారావులుగా గుర్తించారు. వియం బంజర్ నుండి బైక్ పై స్వగ్రామం కొత్త లంకపల్లికి వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో మలుపు సూచిక బోర్డు అమర్చిన ఇనుప స్తంభాన్ని బైక్ బలంగా ఢీకొనడంతో బైక్ నడుపుతున్న కాసిం దుర్గారావు కాలు తెగిపడిపోయింది. బైక్ వెనుక భాగంలో కూర్చున్న మరో వ్యక్తి చింతల వెంకటేశ్వర్లకి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే ఆస్పత్రికి తరలించేందుకు స్థానికులు 108 అంబులెన్స్ కి ఫోన్ ఆలస్యం అవ్వడంతో తీవ్ర రక్తస్రావంతో ఉన్న క్షతగాత్రులను పాసింజర్ ఆటోలో వియం బంజర పోలీసులు పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. తీవ్రంగా గాయపడిన చింతల వెంకటేశ్వర్లు(40) చికిత్స పొందుతూ మృత్యువాత చెందాడు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వియ్యం బంజర ఎస్సై కె. వెంకటేష్ దర్యాప్తు చేపట్టారు. సకాలంలో 108 వాహనం అందుబాటులోకి రాకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





## బాబూ జగ్జీవన్ రామ్ జయంతి పురస్కారించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘన నివాళులు



ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సమాజ అభివృద్ధికి అవిశ్రాంతంగా చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. జాతీయోద్యమంలో పాల్గొన్న జగ్జీవన్‌రామ్ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని, ఆయన దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ ప్రసన్న కుమార్, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు

**నివాళులర్పించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

ఖమ్మం (సూర్య బ్యూరో)జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తో కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ,బిజెపి పాలనలో దేశం రకరకాల అసమానతలు వ్యత్యాసాలతో విచ్ఛిన్నమైపోతుందని ఎటువంటి వ్యత్యాసాలు లేకుండా ఈ దేశాన్ని అద్భుత జాతిగా నిర్మించిన బాబు జగ్జీవన్ రామ్ బాటలో ఈ దేశ ప్రజానీకం నడవాలని పిలుపునిచ్చారు.బాబు జగ్జీవన్ రామ్ భారతదేశంలో పుట్టడం, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కావడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నామన్నారు. జగ్జీవన్ రామ్ రక్షణ మంత్రి గానే కాకుండా అనేక రకాల శాఖల మంత్రిగా ఆయన దక్షతతో వ్యవహరించారని. జగ్ జీవన్ రామ్ పాలన అనుభవం భారతదేశ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి ఉపయోగపడిందన్నారు. చట్టసభల్లో మాట్లాడిన తీరు ప్రజా జీవితంలో వారు గడిపిన తీరు. దేశంలోని బడుగు బలహీన వర్గాల గురించి కాకుండా దేశ సంక్షేమం కోసం వారు అనేక ప్రణాళికలు రచించారు. దేశ ఔన్నత్యానికి పునాదులు వేశారన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా రూపొందించడంలో ఆయన పాత్ర కీలకం అని పేర్కొన్నారు.ఈ దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ జరగాలన్న రాజ్యాంగబద్ధ పాలన జరగాలన్న బాబు జగ్జీవన్ రామ్ బాటలో దేశ ప్రజలు పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్,జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కొత్తగూడెం భద్రాద్రి జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య,నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, రరాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మెన్ రాయల నాగేశ్వరరావు, పిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, ఖమ్మం నియోజక పార్లమెంటరీ ఎన్నికల ఇంఛార్జి శివ కుమార్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు డాసరి దానియల్,జిల్లా ఐ.ఎన్.టి.యు. సి,మహిళా, యువజన, మైనారిటీ, కిసాన్ కాంగ్రెస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొత్తా సీతారాములు,దొబ్బల సౌజన్య,యడ్లపల్లి సంతోష్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, దుద్దుకూరి వేంకటేశ్వర్లు,లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్ ,మిక్కిలినేని మంజులనరేందర్, పల్లెబోయిన భారతి చంద్రం, గజ్జెల లక్ష్మీవెంకన్న, జిల్లా ఓ బి.సి. సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, బొమ్మిడి శ్రీనివాస్, మోతుకురి ధర్మారావు, వనం ప్రదీప్తచక్రవర్తి (బాబు), , మైనారిటీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, బండి నాగేశ్వరరావు, అంజని కుమార్, రజి, తవిడబోయిన రవి, బండి రమేశ్, శ్రీను, అనిల్ కుమార్, ఏలూరి రవికుమార్, కొట్టేముక్కల నాగేశ్వరరావు, కమతం రామక్రిష్ణ, అక్కినేని పూర్ణ చందర్ రావు, గడ్డం వెంకటయ్య,విప్లవ కుమార్,పాషా, వేణు, షేక్ అబ్దుల్ రెహమాన్, ప్రతిభారెడ్డి, కొత్తపల్లి పుష్ప, రెంటాల ప్రసాద్, తలారి నాగభూషనం, సుదర్శన్, జాని, అవేజ్, రాకేశ్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని, వారి చరిత్రను, వారు చేసిన త్యాగాలను మనమంతా తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, డా. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహనీయుల జీవితం నుంచి మనం వారి పనితీరు, వారు దేశం కోసం చేసిన త్యాగాలు తెలుసు కోవడానికి ఇట్టి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. మనదేశం దృఢంగా ఉంటూ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పిస్తూ, అన్ని మతాల, వర్గాల వారు ఇక్కడ ప్రశాంతంగా నివసించే వాతావరణం ఏర్పడడానికి మనం రచించుకున్న రాజ్యాంగం రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు డా. బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ దేశ రక్షణ శాఖ మంత్రిగా పనిచేశారని, కీలక సమయంలో సరిహద్దులను కాపాడి దేశాన్ని ఒక్కటి చేసిన మహనీయుడని, రాజకీయాల్లో సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని కలెక్టర్ అన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్తగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. బాలికల విద్యకు సైతం ఆయన ప్రాధాన్యత కల్పించారని, తన కుమార్తెను ఇండియన్ ఫారిన్ సర్వీస్ వంటి ఉన్నత చదువులు చదివించారని, మహిళలు చదివితే కుటుంబంతో పాటు సమాజాభివృద్ధికి అవకాశం ఉంటుందని తెలియజేసిన మహనీయుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జెడ్పి సిఇఓ వినోద్, జిల్లా పశుసంవర్ధక అధికారి వేణు మనోహర్, జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ర్యాండమైజేషన్ చేసినఈవీఎంలు నియోజకవర్గాలకు తరలింపు



మొదటి పేజీ తరువాయి

ఖమ్మం, పాలేరు సెగ్మెంట్లకు సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల, వైరా సెగ్మెంట్ కు సంబంధించి వైరా సాంఘీక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల, మధిర సెగ్మెంట్ కు సంబంధించి మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, సత్తుపల్లి సెగ్మెంట్ కు సంబంధించి జ్యోతి విద్యాలయం లో స్ట్రాంగ్ రూంలు ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, మదన్ గోపాల్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బిజెపి పార్టీ ప్రతినిధి జిఎస్ ఆర్ఏ. విద్యాసాగర్, సిపిఐ (ఎం)పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాశ్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎన్. సత్యంబాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, టిడిపి పార్టీ ప్రతినిధులు పాలడుగు టిఆర్. కృష్ణప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అండగా షీ టీమ్స్ సేవలు.

**ఖమ్మం సూర్య బ్యూరో**

ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిదిలో మహిళల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, వారి ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఖమ్మం పోలీస్ కమీషనర్ శ్రీ సునీల్ దత్ ఐపీఎస్ తెలిపారు. మహిళలకి ప్రయాణాల్లలో, పని ప్రదేశాల్లో, ఇతర చోట్ల ఎదురయ్యే వివిధ రకాల వేధింపుల నుండి రక్షణ కోసం షి టీమ్స్ బృందాలు అన్ని వేళలా అందుబాటులో ఉంటాయని అన్నారు. ఫిర్యాదులు తీసుకోవడం మొదలు పరిష్కారం చూపే వరకు మొత్తం ప్రక్రియలో బాధితుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతారు. బాధితులకు నిత్యం అండగా ఉండి ధైర్యం చెప్తారు. నేరుగా షీ టీం బృందాలను కలిసి ఫిర్యాదు చేయాల్సిన పనిలేదు.

డయల్ 100, వాట్సాప్, క్యూఆర్‌కోడ్ తదితర అనేక విధానాల్లోనూ ఫిర్యాదులు చేయవచ్చు అన్నారు. మహిళలు మరియు పిల్లల పట్ల నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి అని ముందుగానే గుర్తించబడిన ఇబ్బందికర ప్రాంతాలలో షీ టీమ్స్ ప్రతిరోజూ తమ పరిధిలో తనిఖీ చేస్తుంది నిరంతర నిఘా ఉంటుంది ఆడపిల్లలను,మహిళలను వేధించినా, అసభ్యంగా ప్రవర్తించినా, తిట్టినా, వారి ఫొటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసినా, సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టు చేసినా, మిత్రులకు షేర్ చేసినా తీవ్రమైన నేరంగా పరిగణించి.. ఎలాంటి కఠిన శిక్షలు వేస్తున్నారో షీటీమ్స్ కాలేజీల్లో, స్కూళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఒకవేళ నిందితుడు మైనర్ అయితే అతడికి తల్లితండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఖమ్మం కమీషనరేట్ నందు 2024 సంవత్సరం లో ఇప్పటి వరకు (06 ఏప్రిల్ 2024 ) షి టీమ్ అవగాహన కార్యక్రమాలు 96 నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 26 మంది అమ్మాయిలు మరియు మహిళలు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ షీ టీం వారిని ఆశ్రయించగా వారిని వేధించిన వారిని పట్టుకుని వారిలో కొంతమంది పై కేసులు నమోదు చేయడం జరిగింది మరియు కొంతమందిని కౌన్సిలింగ్ చేసి బైండ్ ఓవర్ చేయడం జరిగింది. మార్చ్ నెలలో 09 ఫిర్యాదులు రాగ 4 పెట్టీ కేసులు, 3 గురికి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగినది. అవగాహన కార్యక్రమాలు 35 నిర్వహించడం జరిగిందన్నారు .

గత కొన్ని రోజులుగా ఇంటర్మీడియట్ మరియు 10 వ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద మరియు పార్క్ వద్ద మోటార్ సైకిల్ పై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ అమ్మాయిలని ఈవిటీజింగ్ చేస్తున్న 06 మందిని ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఎవరైనా మహిళలు వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ 100, షీ టీం నెంబర్ 8712659222 ఫోన్ చేసి లేదా వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చు. మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అని తెలిపారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 5, సూర్య న్యూస్**



పట్టణంలోని బాబు జగజీవన్ రామ్ విగ్రహం వద్ద 117 జన్మదిన వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

**–సండ్ర వెంకట వీరయ్య క్యాంపు కార్యాలయంలో**

పట్టణంలోని సండ్ర వెంకట వీరయ్య క్యాంపు కార్యాలయంలో బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

**బి జె ఆర్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో**

బి జె ఆర్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బి జె ఆర్ అధ్యక్షులు పుల్లారావు మాట్లాడుతూ దేశంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగజీవన్ రామ్ వంటి వారు ఎంతో కృషి చేశారు అణగారిన వర్గాల వారు బాగుపడాలంటే సరైన న్యాయం జరగాలంటే రాజ్యాధికారం వారి చేతుల్లోకి రావాలని నమ్మి ఆచరించిన వారిలో బాబు జగజీవన్ రామ్ ఒకరు అని అన్నారు . బి జె ఆర్ ఫౌండర్ కమిటీ అధ్యక్షులు ఇదుపులపాటి వెంకటేశ్వరరావు బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి గజమాలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆడమ్స్ కేక్ కట్ చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజేఆర్ సర్వీస్ సొసైటీ బాధ్యులు పాల్గొన్నారు.

**15వ బెటాలియన్ ఆధ్వర్యంలో**

గంగారం 15వ బెటాలియన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు బెటాలియన్ కమాండెంట్ పి వెంకట రాములు ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మం టిడిపి కార్యాలయంలో ఘనంగా బాబు జగజ్జివన్ రామ్ జయంతి



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

ఏప్రిల్ 5 ఖమ్మం నగరం తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి హరిష్ చంద్ర ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ జగ్జీవన్ రాం స్వాతంత్ర్య సమర యోధుడు సంఘ సంస్కర్త రాజకీయవేత్త బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చిన అతను బాబూజీగా ప్రసిద్ధుడు1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించి దేశానికి వారి చేసిన సేవలు మరువలేనివి కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు బివి రాఘవులు, కర్నాటి సీతారాములు, నాగండ్ల లక్ష్మణ్, కన్నేటి పుధ్వీ, చావ నరేందర్, భానోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ అద్వర్యం లో లాప్టాప్ వితరణ

**వైరాసూర్యరూరల్:**

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మి అద్వర్యం లో బీటెక్ చదువుతున్న విద్యార్థి ఉప్పలమడక కు చెందిన ఇన్నపనూరి ఉపేంద్ర కు లాప్టాప్ అందించారు ఈ కార్యక్రమం లో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులకు లాప్టాప్ లు అందజేయటం జరిగింది అన్నారు ఈ కార్యక్రమం లో జియంటి.కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు, ఆర్సీ.లగడపాటి ప్రభాకరరావు , జడ్సీ.డాక్టర్ శ్రీధర్ గౌడ్ తోటకూర శ్రీకాంత్ , గంగవరపు కిషన్ ,వుయ్యూరు రామకృష్ణ , జాలా మహాలక్ష్మి ,కే.గోపి పాల్గొన్నారు.



## షేక్ గౌసుద్దీన్ ఆధ్వర్యంలో ముస్లింకు తోఫా వితరణ..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 5)సింగరేణి గ్రామంలో ముస్లింలకు బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జీ ఎస్కె.గౌసుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం పేద ముస్లింలకు నిత్యావసర వస్తువులు(తోఫా) అందజేశారు.రంజాన్ మాసంను పురష్కరించుకోని సింగరేణి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గౌసుద్దీన్ నిత్యావసర వస్తువులను పంపిణి చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత ఎండీ.బాబు, ముస్లిం పెద్ద సాధిక్ అలీలు మాట్లాడుతూ జీవితంలో ఎంతసంపాధించింది, ఎంత దాచింది ముఖ్యంకాదని,మంచి పనులు ఏమి చేశామనేదే మిగులుతాయన్నారు. అకలిని అర్థం చేసుకోవటానికే భగవంతుడు ఉపవాస దీక్షచేయాలని ప్రబోధించారన్నారు.అల్లా కరుణకు సహనం కావాలని,సహనంతోనే అల్లా ప్రసన్నం సాధ్యమన్నారు.గౌసుద్దీన్ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించటం అభినందనీయమన్నారు. కరోనా సమయంలో గౌసుద్దీన్ ఇంటింటి తిరిగి చేసిన సేవలు మరవలేని యన్నారు. ప్రతిసంవత్సరం రంజాన్ కు పేద ముస్లింలతో పాటు ఇతర పేదలకు సాయం చేస్తూ దాతృత్వం చాటుకుంటున్నారని ప్రశంసించారు.ఈకార్యక్రమంలో ముస్లిం పెద్దలు నసీరుద్దీన్, ఖలీలుల్లాఖాన్,చాంద్ పాషా, ఖైరుద్దీన్,అఫ్జల్మియా, మున్వర్, సద్దాం, సోమందుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలి



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 5, సూర్య న్యూస్**

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మోడీని ఓడించడం ద్వారా ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ కూలీలకు విజ్ఞప్తి చేశారు. సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో జరిగిన ఉపాధి కూలీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేసి ఈ పథకం లేకుండా చేయడానికి కూలీల పొట్ట కొట్టేందుకు నరేంద్ర మోడీ ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగానే ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో పూర్తిగా నిధులు తగ్గించారని కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తున్న మోడీ ఉపాధి కూలీల గురించి పట్టించుకోవడంలేదని వచ్చే ఎన్నికల్లో మోడీని ఓడించడం ద్వారా ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలని ఆయన కూలీలకు పిలుపునిచ్చారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి 600 ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నందిపం కుమారి, కార్యదర్శిగా ఆకుల అనంతలక్ష్మి, ఉపాధ్యక్షులుగా మరియమ్మ కారుమంచి ,మార్గని వరలక్ష్మి ,శ్యామల ,రాధా, అపర్ణ ,సుమలత ,సువార్త గౌరీ ,యశోద ,లక్ష్మి ,రామారావు ,తడికమళ్ళ కృష్ణయ్య, మజ్జమ్ రాధా లు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :**



మోలుగుమాడు గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గంటా తిరుపతమ్మ ..శ్రీను. బంధువులైన రేచర్ల నరసింహారావు కుమారుడు వివాహానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గంట శ్రీను ఇంటివద్ద డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మోలుగుమాడు గ్రామంలో పలు అభివృద్ధి పనులపై చర్చించారు. మండలంలో రాజకీయ సమస్యలపై కూడా పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలతో పూర్తి వివరాలుతో ప్రజా భవన్ కు రావాలని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ నాయకులను సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు ,శీలం శ్రీనివాసరెడ్డి ,అనుమోలు వెంకట కృష్ణారావు,యన్నం పిచ్చిరెడ్డి,రాజీవ్ గాంధీ కడియం శ్రీనివాసరావు, కంచర్ల వెంకట నరసయ్య, తల్లపురెడ్డి రత్నాల్ రెడ్డి, జి.బాబురావు, షేక్ ఇస్మాయిల్ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా ఖమ్మం జిల్లాలోని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ,తెలంగాణ నాన్ గెజిటెడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఐ.డి.ఓసి. కలెక్టరేట్ నందు ఏర్పాటుచేసిన జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో టి.జి.ఓ స్ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి బి. సి వెల్ఫేర్ ఆఫీసర్ జ్యోతి జిల్లా అసోసియేటెడ్ ప్రెసిడెంట్ రమేష్ జిల్లా ట్రెజరర్ శేష ప్రసాద్ జిల్లా నాయకులు నయూమ్ పాషా పి వీరస్వామి జే వెంకన్న జే.వి .రామకృష్ణ ఎన్. వి .కృష్ణారావు పుష్ప రాజ్ బాలాజీ పగిడేపల్లి వెంకటేశ్వర్లు అదే విధముగా టీ.ఎన్జీ.వోస్ జిల్లా నాయకులు కొణిదల శ్రీనివాసరావు గుంటపల్లి శ్రీనివాసరావు జయపాల్ ఆయుష్ ప్రకాష్ శ్రీధర్ సింగ్ హనుమంతరావు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నున్న రామకృష్ణ జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 5,సూర్య న్యూస్**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ నున్న రామకృష్ణ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ క్యాంప్ కార్యాలయంలో ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు నున్నా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లగుళ్ళ నరసింహారావు, గాదె చెన్నారావు , కమల్ పాష , మానుకోట ప్రసాద్, పింగుల శామ్యుల్, శ్రీనివాస్ రెడ్డి, ఐ.శ్రీను,మధు,కార్యకర్తలు,అభిమానులు కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు జరిగే తుక్కుగూడ సభను జయప్రదం చేయండి

### ఎం.ఎల్.ఏ డా.మట్టా రాఘమయిదయానంద్



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

నేడు హైద్రాబాద్ లోని తుక్కు గూడలో జరిగే కాంగ్రెస్ జన ఏ.సి.సిలర్ జాతర సభను జయప్రదం చేయాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. జాతీయ నాయకులు పాల్గొనే ఈ కార్యక్ర మానికి నియో జకవర్గం నుండి పెద్ద సంఖ్యలో తరలి రావాలని, ఉదయం 8 గంటలకు క్యాంపు కార్యాలయం నుండి వాహనాలు తరలివెళ్తాయని కావునా అందరూ సకాలంలో హాజరుకావాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా సాగే ఈ సభ కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రతిష్టాత్మక మన్నారు. గ్రామాలలోని ప్రతి విధుల నుంచి ,నియోజకవర్గ ప్రతినిధుల వరకు తుక్కుగూడ సభకు తరలిరావాలని కోరారు.

## వద్దిరాజు రవిచంద్రను సన్మానించిన కార్యకర్తలు

**వైరాసూర్యమేజర్ న్యూస్:**

వైరా బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను అభిమానులు కార్యకర్తలు ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం రవిచంద్ర మాట్లాడుతూ గురువారం రోజున ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశానని మొట్ట మొదటిసారిగా వైరాకే రావటం జరిగిందని అన్నారు రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాజ్యసభ కు నన్ను పంపడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నామా నాగేశ్వరరావు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. ఎమ్మెల్సీ తాత మధు నియోజకవర్గ ఇన్చార్జ్ ఆధ్వర్యంలో రవిచంద్రన్ సన్మానించిన వారిలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు ఐదో వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు మాదినేని దుర్గాప్రసాద్ నరేష్ నాని ఎదునూరి శ్రీనివాసరావు మాదినేని లక్ష్మణరావు తదితరులు ఘనంగా సన్మానించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన తంబూరు దయాకర్ రెడ్డి

**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయుకులు కోట రాంబాబు శుక్రవారం ఎర్రుపాలెం మండలం లో పర్యటించారు. పర్యటనలో భాగంగా తక్కెళ్ళపాడు గ్రామంలో గంధసిరి కొండల రావు మహిమ నూతన దంపతులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను అందజేశారు .అనంతరం రామన్నపాలెం గ్రామంలో అయిలూరి శ్రీనివాస్ రెడ్డి ప్రసన్న నూతన దంపతులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వర రెడ్డి,పీసీసీ సభ్యులు శీలం ప్రతాప్ రెడ్డి, పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి,మాజీ సర్పంచ్ కూరపాటి సుందరమ్మ కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ అయిలూరి నాగిరెడ్డి, అయిలూరి రవీంద్ర రెడ్డి,శీలం మాధవ్ రెడ్డి,ముక్కర రామకృష్ణ రెడ్డి, కర్నాటి వెంకటేశ్వర రెడ్డి, మొగిలి అప్పారావు,బుర్ర వెంకట నారాయణ,సోషల్ మీడియా నియోజకవర్గం సభ్యులు కూరపాటి ప్రవీణ్ కుమార్, కూరపాటి నాగేశ్వర రావు, రమేష్,ఓబయ్య, తదితరులు పాల్గొన్నారు.



## జమలాపురంలో సేవాలాల్ మేరమ్మ తల్లి ఆలయానికి భూమి పూజ

**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని జమలాపురం గ్రామంలోని ఎస్టీ కాలనీలో సంతు సేవాలాల్ మహారాజ్,మేరమ్మ తల్లి గుడి నిర్మాణానికి శుక్రవారం తండా నాయకుడు భూక్యా బాలాజీ దంపతులు శంకుస్థాపన,భూమిపూజా కార్యక్రమం నిర్వ హించారు.ఈ కార్యక్రమం మూడు బాలాజీ (కార్ బార్) నునావత్ లక్ష్మణుడు(మోతాదు) ల ఆధ్వర్యంలో నిర్వ హించారు.ఈ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎర్రుపాలెం సొసైటీ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మూల్పూరి స్వప్న,జమలాపురం గ్రామానికి చెందిన ఖమ్మం కె ఎన్ ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు సతీమణి నిర్మల కుమారి ముఖ్య అతిథులుగా హాజరై కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బంజర తండా నాయక్ ధరావత్ చంద్రు,కార్ బారి భూక్య కృష్ణ,మోతాదు మెగావత్ పందు,నాగేశ్వర్ రెడ్డి, అంకసాల శ్రీనివాసరావు, వీరమాచినేని వెంకట కృష్ణారావు,అంకిరెడ్డి,పీటా



నరసింహారావు,వెంకట రామ్ రెడ్డి,రమేష్, రామారావు,ముల్లంగి గాబ్రెల్,మురళీ, శీను,తండా కుటుంబ సభ్యులు,కమిటీ సభ్యులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## తోటకూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మినరల్ వాటర్ ప్లాంట్..





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 5) మండలంలోని తోటకూరి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గేటు కారేపల్లి,రేగులగూడెం, సింగరేణి గ్రామం పంచాయతీ లలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు.ఈ వాటర్ ప్లాంట్లను ఫౌండేషన్ వ్యవస్థాపకులు తోటకూరి పిచ్చయ్య-సత్యవతి దంపతులు శుక్రవారం ప్రారంభించారు.సురక్షిత నీటిని ప్రజలకు ఉచితంగా అందజేయడానికి రూ 22 లక్షల వ్యయంతో ప్రత్యేకమైన షెడ్లలో వాటర్ ప్లాంట్ నిర్మించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు తోటకూరి పిచ్చయ్య తెలిపారు. ఫౌండేషన్ ద్వారా మండల వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలను చేయటం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మాజీ సొసైటీ చైర్మన్ తోటకూరి శ్రీనివాసరావు సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, రైతుబంధు మాజీ మండల కన్వీనర్ హనుమకొండ రమేష్, మాజీ సర్పంచులు భూక్య కల్పన ఈసం అరుణ భద్రం, గ్రామ పెద్దలు మండెపూడి సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాల నడుమ నున్నా 52 వ, జన్మదిన వేడుకలు :

### కల్లూరు లో నున్నాకు ఘన స్వాగతం పలికిన మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు :

### బారీ నినాదాలతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు :

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ (5) :**

పట్టణంలో ఖమ్మం వెళ్లే రోడ్డు లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు బ్రిక్స్ కంపెనీ వద్ద శుక్రవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నున్నా రామకృష్ణ 52 వ, జన్మదిన వేడుకలను పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కల్లూరు నున్నా రామకృష్ణ రాకతో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జై మట్టా,జై పొంగులేటి, జై తుమ్మల, జై భట్టి ,జై రేణుకమ్మ అంటూ, బారీ నినాదాలతో హెూరెత్తించారు. అనంతరం టపాసులతో మారు మ్రోగించారు. అందులో భాగంగా ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని, బారీ కేక్ కట్ చేసీ రామకృష్ణ కు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఇది ఇలా ఉండగా, నూతన బస్టాండ్ లో ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లను వారు స్వయంగా అందజేశారు.అంతేకాకుండా, పట్టణంలో ఉన్న ప్రభుత్వ దవాఖానలో , రోగులకు పండ్లు, పాలు, రొట్టె ,అందజేసి నున్నా తన మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతరం నున్నాకి ఏనుగు సత్యంబాబు, నారపరెడ్డి, తోటకూర రామకృష్ణ దారా రంగ, చెరుకూరి అనిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వారి నోరు తీపి చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. లింగాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల సాంబశివరావు, మాట్లాడుతూ, నున్నా కాంగ్రెస్ పార్టీ కి చేసిన సేవలను సాంబ గుర్తు చేసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నున్నా రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ కి చేసిన సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ లో మంచి అవకాశం కల్పిస్తారని, సాంబ తన ఆనందాన్ని చాటుకున్నారు .ఈ కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ పార్టీ బాధ్యులు, ఏనుగు సత్యంబాబు, తోటకూర రామకృష్ణ, మచ్చా వెంకటేశ్వరరావు చెరుకూరి అనిల్ చిన్నకోరుకొండి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, భూదాటి నారపరెడ్డి, యాసా శ్రీకాంత్, పసుపులేటి శ్రీనివాసరావు, మిమిక్రీ కిషోర్, తోట సుబ్బారావు, కే వి ఆర్, మాజీ గ్రామ సర్పంచ్,మోహన్ నాయక్, మర్లపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి వీరబాబు,గుగులోత్ ప్రసాద్, వైకుంటపు బాబురావు, దేవరపల్లి వెంకటేశ్వరరావు, దేవరపల్లి, శ్రీనివాస్, మన అప్పిరెడ్డి ,యాకూబలి, శ్రీను మేకల సాంబశివరావు , నోటి కృష్ణారెడ్డి, శివాజీ, బొడ్డు తిరుపతిరావు, బోల్లం ఉపేంద్ర, గోపాలరావు, కూరగాయల వెంకటేశ్వరరావు ,ఇస్మాన్, ఏనుగుల వెంకటేశ్వరరావు, లాల్ సింగ్ ,దేవభక్తిని కృష్ణకుమారి బైర్ల కాంతారావు, బత్తుల రాము , పెద్దబోయిన నరసింహారావు ,మాడిశెట్టి శ్రీనివాసరావు, బందుల కృష్ణ, బుర్రి వీరయ్య, పెద్దబోయిన వెంకీ, కృష్ణంశెట్టి కొండలు, కల్లూరు భువన నిర్మాణ కార్మికుల సంఘం మాజీ యూనియన్ అధ్యక్షులు షేక్ జానీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రంజాన్ మాసంలో అతి పవిత్రమైన రాత్రి షబ్-ఎ-ఖద్ర్ నేడే

**- రంజాన్ మాసంలో చివరి ఐదు బేసి రాత్రుల్లో ముఖ్యమైన రాత్రి**
**- పవిత్ర ఖురాన్ అవతరించిన రాత్రే షబ్ ఎ ఖద్ర్**
**- జాగారం ప్రత్యేక ప్రార్థనల కోసం మసీదులు ముస్తాబు**



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)- ఇస్లామిక్ క్యాలెండర్‌లో తొమ్మిదవ నెల అయిన పవిత్ర రంజాన్ మాసంలోని చివరి 5 బేసి రాత్రుల్లో నేడు నిర్వహించబోయే (షబ్ ఎ ఖద్ర్) చాలా ముఖ్యమైనదిగా ముస్లింలు పరిగణిస్తారు. ఈ ఐదు రాత్రుల్లో వారు కోరుకున్నది వారి ప్రార్థనల ద్వారా మంజూరు చేయబడుతుందని నమ్ముతారు. అందులో భాగంగా శనివారం రాత్రి జరగబోయే షబ్ ఎ ఖద్ర్ ను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా



ఉన్న అన్ని మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. ఇస్లామిక్ క్యాలెండర్‌లోని పవిత్ర రాత్రులలో షబ్-ఎ-ఖద్ర్, లైలతుల్ ఖదర్ అని కూడా పిలుస్తారు. ఇస్లామిక్ క్యాలెండర్‌లో తొమ్మిదవ నెల అయిన పవిత్ర రంజాన్ మాసంలోని చివరి 5 బేసి (జాగారం) రాత్రులు చాలా ముఖ్యంగా పరిగణిస్తారు ముస్లింలు. ఈ రాత్రుల్లో వారు కోరుకున్నది వారి ప్రార్థనల ద్వారా మంజూరు చేయబడుతుందని నమ్ముతారు. పవిత్ర ఖురాన్‌లో, షాబ్-ఎ-ఖద్ర్ రాత్రులలో నమాజు చేయడం వెయ్యి నెలల కంటే గొప్పదని ఖురాన్ పవిత్ర గ్రంథంలో వ్రాయబడింది. కాబట్టి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం, ఈ రాత్రులను గొప్ప మతపరమైన ఉత్సాహంతో ఈ పవిత్రమైన రాత్రుల్లో ముస్లింలు ప్రార్థనలు చేస్తూ, ఖురాన్ పఠిస్తూ, తమ పాపాలకు క్షమాపణ కోరుతూ రాత్రంతా మేల్కొని



ఉంటారు. షబ్ ఎ ఖద్ర్ అనేది పవిత్ర ఖురాన్ యొక్క మొదటి శ్లోకాలు ప్రవక్త ముహమ్మద్‌కు అవతరించిన రాత్రిని సూచిస్తుంది. ఈ రాత్రుల్లో భగవంతుని దీవెనలు మరియు దయ పుష్కలంగా ఉంటాయని నమ్ముతారు. అంతేకాదు, 83 ఏళ్లలో చేసిన పూజల కంటే ఈ పవిత్ర రాత్రులలో చేసే ప్రార్థనలు, పూజల, పుణ్యఫలం ఎక్కువ అని నమ్ముతారు. ఇస్లామిక్ పండితులు పవిత్ర ఖురాన్ గ్రంథంలో పేర్కొన్న అన్ని ముఖ్యమైన శ్లోకాల అర్థాన్ని పఠిస్తారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం షబ్ ఎ ఖద్ర్ సమయంలో ఒక ప్రత్యేక దువాను పఠిస్తారు అది అల్లాహుమ్మా ఇన్నాకా అఫువ్వున్ తుహిబ్బుల్ అఫ్వాఫఫు అన్నీ, చదువుతారు దీని అర్థం ఓ అల్లాహ్ నువ్వే ఎక్కువగా క్షమించే వాడివి, క్షమించడానికి ఇష్టపడతావు కాబట్టి నన్ను క్షమించు అని ముస్లింలు దువా చేస్తారు.

# పూర్వీకుల అడుగుజాడల్లో వేదపండితులు కామవరపు విజయమారుతీ శర్మ

**- ప్రజల దాహార్తిని తీర్చడానికి చలి వేంద్రం ఏర్పాటు**
**-మాతృమూర్తి తో ప్రారంభోత్సవం..**

దమ్మపేట%ఎ% సూర్య (మేజర్ న్యూస్ ) – ఇప్పుడున్నరోజుల్లో కుటుంబ సభ్యులు తాత ముత్తాతల పేర్లు, వారి వివరాలు కూడా తెలియని ఈ రోజుల్లో వారి పూర్వీకుల అడుగుజాడల్లో నడిచి వారు చేసిన ప్రజలకు ఉపయోగపడే పుణ్య కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ.. వంశ గౌరవాన్ని... నిలబెడుతూ.. పదిమంది వంశాన్ని మెచ్చుకునేలా మహత్తరమైన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల చేత శభాష్ అనిపించుకుంటున్నారు. వేద పండితులు బ్రహ్మశ్రీ కామవరపు విజయ మారుతి శర్మ ఈ క్రమంలోనే కామవరపు విజయ మారుతి శర్మ తండ్రిగారైన స్వర్గీయ కామవరపు పురుషోత్తమ శాస్త్రి పేరిట వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చే దిశలో ఆయన నివాసం వద్ద శుక్రవారం ఆయన మాతృమూర్తి కామవరపు లలితమ్మ చేత ఘనంగా చలి వేంద్రం ప్రారంభోత్సవం చేయించారు. వేద పండితులు కామవరపు విజయ మారుతి శర్మ ప్రియ శిష్యుడైన మహాదేవ తోట శ్రీనివాసరావు స్వామి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో విజయ మారుతి శర్మ మాట్లాడుతూ ఆయన నాన్న అమ్మ కామవరపు కామేశ్వరమ్మ నాటి రోజులలో అడిగినవారికి కాదనకుండా ఆకలితో ఉన్న వారికీ కడుపునిండా అన్నం పెట్టి, కట్టుకోవడానికి బట్టలు లేని వారికీ వస్త్ర దానం చేసి, శ్రీరామ నవమి కి భద్రాచలం వెళ్లే రామ భక్తులకు రాత్రి పగలు అనే తేడా లేకుండా వేసవి తాపంతో ఇబ్బందులను ఎదురుకుంటున్న బాటసారులకు మజ్జిగా, చల్లటి పానీయాలను ప్రజలకు అందించేవారని తెలిపారు. ముఖ్యంగా ఆనాడు కాలి నడకన భద్రాచలం





సీతారాముల దర్శనానికి వెళ్లే భక్తులను దృష్టిలో ఉంచుకొని భక్తులకు అన్నో సేవ కార్యక్రమాలను చేసి కామేశ్వరమ్మ తరించిపోయేవరని అన్నారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న నల్లకుంట గ్రామ గిరిజన వాసులు ఉదయం నుండి సాయంత్రం వరకూ కూలి చేసుకుని సాయంత్రం వేళల్లో ఆనాడు కామవరపు కామేశ్వరమ్మ నివాస ప్రాంతంలో ఉన్న చింత చెట్ల నీడలో సేద తిరడానికి వచ్చిన గిరిజనులకు నిత్యం అన్నదానం, మజ్జిగా, చల్లటి పానీయలు వారికీ అందించి గిరిజనుల పాలిట దైవంగా కొలిచేవారు. అమ్మ వస్తున్నారంటే ఏదో తెస్తున్నారనే ఆశతో, ఆకలితో ఆనాడు ప్రజలు ఎదురుచూసేవరని వేదపండితులు విజయమారుతీ శర్మ తెలిపారు నాటి నుండి నేటి వరకూ తమ వంశంలో ఆకలితో ఉన్న వారిని ఆదు కోవడం,ఇంటి కొచ్చిన వారికీ పండ్లు, ఫలాలను ఇచ్చి అస్సిసులు అందచేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. నేడు ఏర్పాటు చేసిన చలి వేంద్రం లో నిత్యం మజ్జిగా, చల్లటి నీరు అందుబాటులో ఉంటాయని అంతేకాకుండా విశేషం కలిగిన రోజులలో ప్రత్యేక మైన రాగి సంకటి లాంటి ఆహారాన్ని అందించాలనే సంకల్పం తో ఉన్నామని తెలిపారు. చలి వేంద్ర సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి వేద పండితులు కామవరపు విజయ మారుతి శర్మ తనయుడు కామవరపు పురుషోత్తమ పూజ్యన్ శర్మ ప్రత్యేక పూజ కార్యక్రమాలకు సహకరించగా చలివేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం పులిహోర, మజ్జిగ పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కామవరపు విజయ మారుతీ శర్మ ప్రియ శిష్యుదైనా మహాదేవ తోట శ్రీనివాసరావు ను శాలువాతో ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో వేదపండితులు కామవరపు విజయమారుతి శర్మ అభిమానులు దారా శ్రీనివాసరావు, చెక్కిరాల మల్లేశ్వరరావు, దారా సతీష్, పిడుగురాళ్ల శ్రీనివాసరావు, షేక్ రహీం, సాయి, నజీముల్లా, తదితరులు పాల్గొన్నారు.

## సన్ స్ట్రోక్ తో యువకుడు మృతి

**– యువకుడి మృతితో గ్రామంలో విషాద ఛాయలు**



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్) – ఎండ తీవ్రతను తట్టుకోలేక వడ దెబ్బకు యువకుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలో జరిగింది . కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని తిప్పనపల్లి గ్రామానికి చెందిన షేక్ ఈసూబ్, చాంద్ బీ, లా కుమారుడు షేక్ నాగుల మీర (23) సన్ స్ట్రోక్ తో మృతి చెందాడు. నాగుల్ మీర గ్రామంలో ప్రైవేట్ ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఎలక్ట్రిషన్ వర్క్ నిర్వహిస్తుండగా ఎండ తీవ్రత వల్ల వడదెబ్బకు గురైయ్యడు. వెంటనే ఇంటికి చేరుకున్న నాగుల మీర మంచం మీద స్పృహ కోల్పోయాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. దీంతో వారి కుటుంబంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి. అప్పటివరకు కళ్ళ ముందు తిరిగిన కొడుకు ఒక్కసారిగా మృతి చెందడంతో తల్లిదండ్రులు గుండెలు పగిలేలా రోదించారు. గ్రామంలో అందరితో కలివిడిగా తిరిగే యువకుడు మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామస్తులు విషాద ఛాయలో మునిగి పోయారు.

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలోకి సిఎంఆర్ న్యూస్ ఛానెల్ సీఈవో

**–చెన్నం మోహన్ – కొడారి కళ్యాణ్ రామ్.**
**–సిపిఐఎంఎల్ మాస్ లైన్ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్**

భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్) – పార్టీ ప్రజల కోసం నిజాయితీగా చేస్తున్న పోరాటాలు నచ్చి పార్టీలో చేరామని, పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని చెన్నం మోహన్ కొడాలి కళ్యాణ రామ్ అన్నారు..భద్రాచలం పట్టణ కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండ కౌశిక్ వాజేడు చర్ల మండలాలకు చెందిన సీఎంఆర్ న్యూస్ ఛానల్ సీఈఓ చెన్నం మోహన్, కొడారి కళ్యాణ్ రామ్ లు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ప్రజల సమస్యలపై నిత్యం పోరాటాలు చేసే పార్టీ అని పార్టీ క్రమశిక్షణను చూసి పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.. అనంతరం, పార్టీ డివిజన్ కార్యదర్శి కొండచరణ్ మాట్లాడు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ యర్రజెండా పార్టీలో జాయిన్ అవ్వాలని ఆలోచన రావడమే అత్యంత చైతన్యవంతం అని అన్నారు. వీరు పార్టీలో చేరడం అనేది ఎంతో శుభ పరిణామం అని సంతోషించదగ్గ విషయమని అన్నారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఇరువురిని ఆహ్వానించారు. నేటి నుంచి పార్టీ సభ్యులుగా వారి నాయకత్వాన ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమాజాభివృద్ధి కోసం పాటుపడాలని ఆయన సూచించారు. పార్టీ సిద్ధాంత నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాలని అన్నారు. నిజాయితీగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు చేస్తున్న పోరాటాలను చూసి పార్టీ సిద్ధాంతం నచ్చి పార్టీలోకి వచ్చారని, నేటి నుంచి పార్టీలో బాధ్యులుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ భద్రాచలం డివిజన్ నాయకులు దాసరి సాయన్న కొండ కౌశిక్ పార్టీ నాయకులు మహేష్ రాజు వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

**- దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం**
**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.**




కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదా యకమని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా కొనియాడారు. శుక్రవారం కార్యాలయం సమావేశ మందిరంలో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రావ్ చిత్రమటానికి పూలమాలవేసి కలెక్టర్ నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత పేదరి కంలో జన్మించిన బాబూజీ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని ఆమె పేర్కొన్నారు. జాతీయోద్య మంలో పాల్గొన్న బాబూజీ రాజ్యాంగ పరి షత్ సభ్యుడిగా సేవలందించారని, స్వాతం త్ర్యానంతరం తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారన్నారు. కార్మిక పక్షపాతిగా గుర్తింపు పొందిన బాబూజీ రెండు దఫాలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా సేవలు అందించారని కలెక్టర్ తెలిపారు. దేశవ్యాప్తంగా కరవు తాండవిస్తున్నప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం విజయవంతంలో కీలక పాత్ర పోషించారని, రైల్వే, జాతీయ రవాణా శాఖ మంత్రిగా బాబూజీ తనదైన ముద్ర వేశారని, అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు బాబూజీ పోరాడారని, దళితుల అభ్యున్న తికి ఎంతగానో పాటుపడ్డారని కలెక్టర్ పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రావు జీవితాన్ని ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రవీందర్ నాథ్, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారి అనసూర్య, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ శాఖ అధికారి సంజీవరావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, కలెక్టరేట్ పరిపాలనాధికారి గన్య, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, కలెక్టరేట్ సూపర్డెంట్ రమాదేవి, పౌర సరఫరా శాఖ అధికారి రుక్మిణి, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకట్రాంరెడ్డి, జిల్లా అధికారులు అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## మహనీయుల బాటలో పయనిద్దాం
### ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం, సూర్య (మేజన్న్యూస్) – భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్రామ్ 117 వ జయంతి వేడుకలను భద్రాచలం అంబేద్కర్ సెంటర్లో మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజాపెరియార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నిర్వాహకులు దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య, తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు గురజాల వెంకటేశ్వర్లుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బాబుజి జయంతి వేడుకలకు భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్ల వెంకటరావు ముఖ్య అతిథిగా హాజరైనారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి తరువాత బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బెల్లం వెంకట్రావు చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. అనంతరం ఈకార్యక్రమాన్ని ఉదేశించి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబుజగజీవన్రామ్ ఇద్దరు మనకు రెండు కళ్ళ లాంటి వారన్నారు. రాజ్యాంగం ద్వారా మనకు రావాల్సిన హక్కులను సాధించుకునేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు కలిసి పోరాటం చేయాలన్నారు. ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న పీడిత దళిత దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు జగ్జీవన్ రామ్ అని, ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.. ప్రపంచ చరిత్రలోనేఅత్యంత దీర్ఘకాలిక పార్లమెంటేరియన్ గా చరిత్ర సృష్టించి ప్రజలందరిచే "బాబూజీ" అని ఆప్యాయంగా పిలిపించుకున్న సామాజిక ఉద్యమకారుడు స్వాతంత్ర సమరయోధుడు, సాంఘిక నాయ్యం కోసం నిరంతరం పోరాడిన ధీరుడు, జాతీయ రాజకీయ నేతగా విభిన్న శాఖల కేంద్ర మంత్రిగా, నెహ్రూ, ఇందిరాగాంధీ నుండి రాజీవ్ గాంధీ వరకు పలు తరాల రాజకీయ నేతలకు సహచరునిగా అర్ధ శతాబ్దం పాటు ఓటమి ఎరుగని పార్లమెంటేరియన్ గా ప్రపంచ రికార్డు సృష్టించిన బాబు జగ్జీవన్ రామ్ అనుగుణముగా నేటి తరం దళితనేతలు, బహుజన నాయకులు, సామాజిక, రాజకీయ రంగంలో పని చేస్తున్న బలహీన వర్గాలకు చెందిన నాయకులు బాబూజీ జీవితం నుండి నేర్చుకోవాల్సింది చాలా ఉందని ఎమ్మెల్యే సూచించారు.. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు ఈటే రాజేశ్వరరావు, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోట దేవదానం, జిఎస్ శంకర్రావు, అరికెళ్ల తిరుపతిరావు, చాట్ల రవికుమార్, కేవీపీస్ జిల్లా నాయకులు తంబల్ల కృష్ణార్జునరావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, ఇల్లందు నాగేంద్ర, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత, నాయకులు కొప్పుల నాగమణి, కుమారి, తెలంగాణ మాదిగ దండోరా మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వలదాసి వెంకట నరమ్మ, మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నాయకులు ఇసంపల్లి ముత్యం, బొక్క పున్నమయ్య, రాజారావు తదితరులు పాల్గొన్నారు.



## ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జగజ్జీవన్రామ్ జయంతి




కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) – ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో బాబు జగజీరావు 117వ జయంతి వేడుకలను శుక్రవారం బస్టాండ్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దాసరి శ్రీనివాస్ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దాసరి సారధి, మాదిగ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు జై శ్రీనివాస్ మాదిగ, కిరణ్, మధుబాబు, కనుకుంట్ల శ్రీనివాస్, వాసు, లాయర్ శ్రీనివాస్, సునీల్, వాసు, కన్నా, పవన్, అచ్చు, దాసరి సంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్నఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూ స్)– మండలపరిధిలోని కొమ్ముగూడెం గ్రామంలో సోడే లక్ష్మణరావు,కోటమ్మ దంపతుల కుమారుడు హరికృష్ణ, శ్రావణి ల వివాహ వేడుకలో ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్, జిల్లా కాంగ్రెస్ నేత తుళ్లూరి బ్రహ్మయ్య, అశ్వాపురం మండల ఎంపీపీ ముత్తినేని సుజాత పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముత్తినేని వాసు, వేములపల్లి రమేష్, భాగం మహేష్, పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్రామ్ ఆదర్శప్రాయుడు

-అసమానతలు లేని సమాజ నిర్మాణంకోసం పరితపించిన జగ్జీవన్రామ్
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్కె.సాబీర్ పాషా
సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జగ్జీవన్రామ్ జయంతి



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) – సంఘ సంస్కర్తగా, దళితుల పక్షపాతిగా బాబు జగ్జీవన్రామ్ అందించిన సేవలు నేటితరానికి ఆదర్శమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె.సాబీర్ పాషా అన్నారు. భారత తొలి దళిత ఉప ప్రధానమంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జర్జివన్రామ్ 117వ జయంతిని శుక్రవారం సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత జగ్జివన్రామ్ చిత్రపఠానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ దళితుల అభ్యదయానికి అవిరాల కృషి సల్పిన మహాణీయుల్లో జగ్జీవన్రామ్ ప్రముఖుడన్నారు. భారతదేశ తొలి ఉప ప్రధాన మంత్రిగా నిస్వార్ధంగా సేవలందించారని, మచ్చలేని నాయకుడిగా పేరు సంపాదించుకున్నాడన్నారు.. నాలుగు దశాబ్ధాలుగా పార్లమెంటేరియన్గా ప్రజల పక్షాన వారి గళాన్ని వినిపించి ప్రజలు, నిమ్నజాతి సంక్షేమకోనం అహర్నిషలు కృషి చేశారన్నారు. అసమానతలు లేని సమాజ స్థాపనకోసం జగ్జీవన్రామ్ పరితపించాడని అన్నారు. అయన అందించిన సేదలకు గుర్తింపుగా దేశ ప్రజలు బాబూజీగా నామకరణం చేశారన్నారు. ఆయనను ఆదర్భంగా తీసుకొని కులరక్కసిని పారద్రోలేందుకు కృషి చేయాలని, రాజ్యంగం కల్పించిన హక్కులను పరిరక్షించుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని గద్దెదింపితేనే జగ్జీవన్రామ్కు ఘన నివాళులు అర్పించినవారమవుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్య శ్రీనివాస్, నాయకులు నూనావత్ గోవిందు, సందెబోయిన శ్రీనివాస్, పుట్టి భాగ్యలక్ష్మి, షాహీన్స్ విజయలక్ష్మి, లింగేష్, జోనఫ్, దాట్ల శ్రావణ్కుమార్, కిరణ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) – బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ డాక్టర్ జగ్జీవన్ రావు జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సోసియేషన్ అధ్యక్షుడు లకినేని సత్యనారాయణ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడని సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన రాజకీయ, సామాజిక విప్లవయోధుడని మాజీ ఉప ప్రధాని అని కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడారు. కార్యవర్గ సభ్యులు తోటమల్లేశ్వరరావు, అరకాల కరుణాకర్, ఎస్.కె.సాదిక్పాషా, దూదిపాల రవికుమార్, చందుపట్ల ప్రవీణ్ నల్లమల ప్రతిభ కేజీపీ ఏపూరి బాబురావు, రేపాక వెంకటరత్నం, రమేష్కుమార్మక్కడ్, జనపరెడ్డి గోపికృష్ణ, పి.నాగేశ్వరరావు, గోదా రామచంద్రరెడ్డి, సురెడ్డి రమణారెడ్డి, జివి.హరిప్రసాద్, మెండు రాజమల్లు, రవిలాల రామారావు, యాస నాయుడు, పాతూరి పాండురంగ విటల్, సంకు బాపన అనుదీప్, ఎల్.వి.దుర్గారావు, పేసరుమల్లి నాగేశ్వరరావు, జయరాజ్, దేవేందర్, కొప్పాడ మురళి, దొడ్డ సామంత్, ఎస్కే.అంకుష్ పాషా, ఎర్ర శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు




**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్** – పట్టణపరిధిలోని రామవరం పట్టణంలో మాదిగ సంక్షేమ సంఘం(అంబేద్కర్ భవన్) ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ 116 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాదిగ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ కొయ్యడ వెంకన్న, అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత బరిగెల భూపేష్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ బీహార్ రాష్ట్రంలోని చాంద్వా గ్రామంలో ఏప్రిల్ 5 ,1908 వ సంవత్సరంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి భారతదేశ ఉప ప్రధానమంత్రిగా పనిచేస్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు, ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లు సాధించడం జరిగిందన్నారు . జగ్జీవన్ రావ్ 1935 లో అఖిల భారత అణగారిన వర్గాల కూటమి ఏర్పాటు చేశారని తెలిపారు. బాబు జగ్జీవన్ రావు కి భారతరత్న ఇవ్వాలని ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు సామర్ల సమ్మయ్య , సావటి స్వామి, ఆవు నూరి సంజీవరావు, ఇండిగపల్లి శంకర్, కొత్తూరు మదనయ్య , మద్దికుంట గణేష్ , ఇల్లందుల పోచయ్య, అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

## ఆరిఫా అండ్ రోషిని వృద్ధాశ్రమాన్ని సందర్శించిన సిడిపిఓ




అశ్వాపురం,సూర్య (మేజర్‌న్యూస్)– మండలంలో గల ఆరిఫా అండ్ రోషిని వృద్ధాశ్రమాన్ని సిడిపిఓ ప్రమీల మేడం సందర్శించారు. ఆశ్రమంలోని వృద్ధుల సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వృద్ధులతో ఎస్ విఈఈ పి కార్యక్రమం నిర్వహించి వృద్ధులు, అంగన్వాడి టీచర్స్ తో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ప్రమీల , మండలం లోని అంగన్వాడిటీచర్స్, ఆశ్రమం నిర్వాహకులు షహనాజ్ బేగం, మెహరాజ్ దంపతులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి



చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని ఫోరింక్ లైన్ పంచాయతీలో జీడి వారి మాదరి వారి వివాహ వేడుకలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రవీందర్,మాల మహానాడు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి మేదిని లక్ష్మి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## బొగ్గు రవాణా టెండర్ రద్దు చేయాలని కొనసాగుతున్న సమ్మె

టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – కోయగుడెం ఓసి నుంచి ఇల్లందుకు బొగ్గు రవాణా టెండర్ ను రద్దు చేయాలని కోరుతూ,టిప్పర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా శాంతియుతంగా సమ్మె కొనసాగుతున్నట్లు శు క్రవారం తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా కోయాగుడేం ఓసి సమీప గ్రామం వద్ద వంటా వార్పు కార్యక్రమం నిర్వహించి నట్లు అధ్యక్షులు నెలవెల్లి నరసింహారావు తెలిపారు. తమ ఆందోళనను సింగరేణి అధికారులు గమనించి ,తక్కువ రేటు కు టెండర్ వేసిన కాంట్రాక్టర్ కు కనువిప్పు కలిగి టెండరు రద్దు చేసుకోవాలని ఆశిస్తున్నామని తెలిపారు. లేదంటే మా పరిస్తి తి ,మా లారీ ల పై పనిచేస్తున్న కర్మికులది రోడ్డున పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమం లో రామారావు ,సురేష్ ,వీరన్న ,వెంకన్న ,న రేష్ ,రవి ,తదితరులు పాల్గొన్నారు.



## కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా ఊళ్లోజీ



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా ఊళ్లోజీ ఉదయ్‌చందర్‌ను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య నియమించినట్లు శుక్రవారం ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తన శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ జిల్లా అధ్యక్షులు ఏలూరి కోటేశ్వరరావు, కోరం సురేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్యా దేవా, తదితరులు పాల్గొన్నారు.

## సారపాక లో పోలీసుల కార్డెన్ సెర్చ్

### సరైన పత్రాలు లేని 25 వాహనాలు సీజ్



బూర్గంపాడు సూర్య( మేజర్ న్యూస్)–మండలంలోని సారపాకలోని గాంధీనగర్, ఒడియా క్యాంప్ లో పాల్వంచ సీఐ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ సెర్చ్ లో పోలీసులు ఇంటింటికి వెళ్లి ద్విచక్రవాహనాలకు సంబంధించి వివరాలు నమోదు చేసుకుని సరైన పత్రాలు లేని 25 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహించి వాహనాలు తనిఖీ చేయడంతో పాటు కొత్తగా ఎవరైనా అనుమానితులు వచ్చారా లేదా అని కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. అనుమానితులు కనిపిస్తే పోలీసుస్టేషన్ కు సమాచారం ఇవ్వాలని సీఐ వారికి సూచించారు. సరైన పత్రాలు లేని ద్విచక్రవాహనాలను ట్రాక్టర్ ద్వారా పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్డెన్ సెర్చ్ లో బూర్గంపాడు ఎస్సైలు సుమన్, నాగభిక్షంతో పాటు సుమారు 72 మంది సివిల్ పోలీసులు, పారామిలటరీ బలగాలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం





అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూ స్)– అశ్వాపురంలో నూకల వెంకన్న, ముత్తమ్మ దంపతుల కుమారుడు నగేష్, మల్లిక ల వివాహ వేడుకలో పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రములు అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం మండలం పాములపల్లి గ్రామంలో కుంజా చిరంజీవి బాబు రమాదేవి దంపతుల కుమారులు హర్షవర్ధన్ డింపుల్ తనయ్ తేజ్ ల పంచకట్టు వేడుకలో పాల్గొని చిరంజీవులని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల ఎంపీపీ ముత్తినేని సుజాత,అశ్వాపురం మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య గారు మండల కో– ఆప్షన్ సభ్యులు ఎస్ కే కధీర్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.ద

## బోళ్ల వారి వివాహ వేడుకలో పాల్గొన్న డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని పివి కాలనీ కమ్యూనిటీ హాల్‌లో బోళ్ల భాస్కర్‌రావు, కమల దంపతుల కుమారుడు రామారావు,విజయలక్ష్మి ల వివాహ వేడుకలో ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ జిల్లా కాంగ్రేస్ నేతతుళ్లూరి బ్రహ్మయ్య పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలోఅశ్వాపురం మండల ఎంపీపీ ముత్తినేని సుజాత, కాంగ్రేస్ పార్టీ మండల నాయకులు ముత్తినేని వాసు , వేములపల్లి రమేష్, భాగం మహేష్, పుచ్చకాయల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# మీకు అండగా నేనున్నా

## ఐసిడిఎస్ సిడిపిఓ రేవతి

- అడవి బిడ్డలను ఆదరించడం ఎంతో అదృష్టం
- అపూర్వమైన స్వాగతానికి ఎంతో అభినందనీయం
- దట్టమైన అటవి సాక్షిగా.. అడవి బిడ్డల కోసం
- అంగన్వాడీ :సిడిపిఓ రేవతి కాలిబాట





ఒకప్పుడు నక్సల్స్ ప్రభావిత ప్రాంతం అది. చత్తీస్గడ్ ప్రాంతం నుంచి పొట్ట చేత పట్టుకొని అడవిని పోడు చేసుకుంటూ బతుకు వెళ్లదీస్తున్న చత్తీస్గడ్ వలస గుత్తి కోయ గ్రామాలను ఐసిడిఎస్ పాల్వంచ రూరల్ ప్రాజెక్ట్ సిడిపిఓ రేవతి శుక్రవారం సందర్శించారు. దట్టమైన అటవి ప్రాంతంలో నివసిస్తున్న క్రాంతి నగర్ ప్రాంతానికి స్వయంగా సిడిపిఓ రేవతి కాలిబాట నడిచి అడివిలో మగ్గుతున్న అంగన్వాడి పిల్లలను జీవనశైలి కోసం అడిగి తెలుసుకున్నారు.

లక్ష్మీదేవిపల్లి సూర్య (మేజర్ న్యూస్)





గట్టుమల్ల ప్రాంతంలోని గంగమ్మ కాలనీలో ఉన్న అంగన్వాడి ఉపాధ్యాయురాలు బానోతు జ్యోతి సహకారంతో ప్రభుత్వపరంగా అంగన్వాడి లో చదువుతున్న చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని స్వయంగా ఆమె చేతుల మీద అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలు పై ఆరా తీశారు. అమాయక గొత్తి కోయ గిరిజనానికి అన్నివేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. చిన్నారులకు అందించే పౌష్టికాహారం గర్భిణీలకు బాలింతలకు అంగన్వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్న ఆరోగ్య సలహాలు సూచనలు పాటించాల్సిన నిబంధనలపై అడిగి తెలుసుకున్నారు. దట్టమైన అడవి ప్రాంతంలో వలస వచ్చిన గొత్తి కోయా పిల్లల కోసం అంగన్వాడి ఉపాధ్యాయురాలు బానోతు జ్యోతి క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాన్ని నిర్వహించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఒకవైపు మండుతున్న ఎండలు సైతం లెక్కచేయకుండా గుట్టలపై జీవించే వలస గొత్తి కోయ కుటుంబాలను సందర్శించి వారు అనుసరిస్తున్న జీవనస్థితిగతుల కోసం ఆరా తీశారు. క్రాంతి నగర్ ప్రాంతంలో తమకు ప్రత్యేకమైన అంగన్వాడీ కేంద్రానికి కేటాయించాలని తాగునీరు కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ సౌకర్యాలను కల్పించాలని సిడిపిఓ రేవతి ముందు గిరిజలను మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆమె హామీ ఇస్తూ తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న గిరిజనుల పరిస్థితిపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని త్వరలో సాగునీటి సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. గుట్టలపై జీవిస్తున్న పెద్దలతోపాటు చిన్నారులను అటవి బాట పట్టకుండా అంగన్వాడి కేంద్రం వైపు మళ్ళించాలని ప్రభుత్వపరంగా సమకూరుతున్న అనేక సౌకర్యాలను తప్పనిసరిగా అందిస్తామని అంగన్వాడి ఉపాధ్యాయులకు ఆ ప్రాంత గిరిజనులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేగళ్ల సెక్టర్ సూపర్వైజర్ అశోక కుమారి సామాజిక సేవకుడు రూప్లా నాయక్ పాల్గొన్నారు.







## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి..



అన్నపురెడ్డిపల్లి. సూర్య (మేజర్ న్యూస్)-స్వతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ అన్నారు. మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి సీనియర్ అసిస్టెంట్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## నేటి నుండి చిలకలగండి అమ్మవారి జాతర వేడుక

**జాతర ఏర్పాట్లను పరిశీలించిన సిఐ జితేందర్ రెడ్డి**



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవం నేటి నుండి ప్రారంభం కానుంది. 6వ తేదీ నుండి 10వ తేదీ వరకూ జరుగు జాతర మహోత్సవం పురస్కరించుకొనిదేవస్థాన కమిటి అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం అశ్వారావుపేట సిఐ జితేందర్ రెడ్డి, ఎస్ఐ శ్రీరాముల శ్రీను జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం, దర్శన క్యూలైన్లు, ట్రాఫిక్, పార్కింగ్ ప్రదేశాలను ఆయన పరిశీలించారు. ఎటువంటి అవంచనీయ సంఘటనలకు తావు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి బి సూర్య ప్రకాషరావు, అర్చకుల మేడూరి సాంబశివ ప్రసాద్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమం



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-మండల కేంద్రం అశ్వారావుపేట పాత ఎంపిడిఓ కార్యాలయం నందు శుక్రవారం మాజీ ఉప ప్రధాని, పార్లమెంటరీ నేత స్వతంత్ర సమరయోధులు, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు భీమ్ రామ్ ఆర్మీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఆయన త్యాగాన్ని కొనియాడారు, దళిత సమాజం కోసం ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భీమ్ రామ్ ఆర్మీ వ్యవస్థాపక సభ్యులు, వివిధ పార్టీ నేతలు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

అశ్వారావుపేట, సూర్య, (మేజర్‌న్యూస్)-బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపుమేరకు మాజీ శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వర రావు అధ్వర్యంలో నేడు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించనున్నట్లు ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యానికి రూ.500ల బోనస్ ఇవ్వాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం చెల్లించాలని, సాగర్ ఎడమకాల్వకు నీళ్ళు విడుదల చేసి గ్రామాలలో చెరువులు నింపి ప్రజలకు తాగునీరు ఎద్దడి లేకుండా చూడాలని డిమాండ్ చేస్తూ దీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున బిఆర్ఎస్ పార్టీ వివిధ హోదాఖులో ఉన్న ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు.. బాధ్యత తీసుకొని అన్ని గ్రామ పంచాయతీల నుండి..పట్టణంలోని అన్ని వార్డుల నుండి కార్యకర్తలతో, నాయకులు తహశీల్దార్ కార్యాలయంకు చేరుకొని ధర్నాలో పాల్గొనాలని ఆయన కోరారు.

## జకాత్ రూపంలో నిరుపేదలకు సహాయం చేయండి - సాబీర్ పాషా

**-ఇఫ్తార్ విందులో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**



కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్ )-కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని సఫాయి బస్తీ రాష్ట్రా కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పాల్గొన్నారు. ఇఫ్తార్ పార్టీ అనంతరం సాబీర్ పాషా మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో రోజా, ఉపవాసం ఉంటున్న ముస్లిమ్ సోదరులికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు . ఇస్లాంలోని ఐదు మూలస్తంభలో నాల్గొవది జకాత్ ..స్తోమత ఉన్న ప్రతి ముస్లిమ్ సోదరులు తమ సంపాదనలో కొంత భాగం అనగా 2.5 % జకాత్ రూపంలో నిరుపేదలకు సహాయం చేస్తే అల్లాహ్ యొక్క ప్రాప్తి పొందుతారన్నారు . ఈ కార్యక్రమంలో రంజాన్ ఖాన్,అబ్దుల్ రబ్, జుబైర్ గారు, మహమ్మద్ ఆఫ్జాల్, సైద్ తాజుద్దీన్,సీనియర్ జర్నలిస్ట్ వాహేద్, సాదిక్ హుస్సేన్, ఫరీద్ ఇబ్రహీం, అభిద్ హుస్సేన్, జాఫర్ ఖురేషి, మహమ్మద్ హమీద్, అన్వార్ సబ్రీ, జావీద్ సటే, ఉర్దూ ఘర్ సెక్రటరీ మహమ్మద్ షరీఫ్, అంకుష్, ఉస్మాన్ భాయ్ తదితరులు పాల్కొన్నారు.

## చేసిన వాగ్దానాలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- నేటి నిరసన కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలి**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు దాటుతున్నప్పటికీ చేసిన వాగ్దానాలను అమలు పరచడం లేదని ఇలందు మాజీ శాసన సభ్యురాలు బానోతు హరిప్రియ ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసన దీక్షను స్థానిక జగదాంబ సెంటర్లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ప్రారంభిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరిస్తున్న వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునివ్వడం జరిగిందని, ఆహార ధాన్యాలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరకు అదనంగా రూ.500 బోనస్ గాను, రైతులకు రెండు లక్షల రూపాయల లోపు రుణాలను ఇస్తామని చేసిన వాగ్దానాలను మర్చిపోయారని ఆమె ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఎండుతున్న పంటలకు ఎకరానికి రూ.25 వేల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేశారు. స్థానిక జగదంబ సెంటర్ లోని తెలుగు తల్లి విగ్రహం వద్ద ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నాం రెండు గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహింపబడుతుందని బారాస పార్టీ శ్రేణులు విభేదాలు మరిచి అందరూ సకాలంలో హాజరై నిరసన దీక్షను జయప్రదం హరిప్రియ కోరారు.

## అక్రమంగా తరలిస్తున్న 15 క్వింటాల రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు...

**-వాహనం సీజ్, ముగ్గురుపై కేసు నమోదు..**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-అక్రమంగా తరలిస్తున్న (పిడిఎస్) రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఇందులో భాగంగా వాహనాన్ని సీజ్ చేసి, ముగ్గరిపై కేసు నమోదు చేశారు. వివరాల్లోకెళ్తే మండల కేంద్రంలోని వెంకటాపురం క్రాస్ రోడ్డు వద్ద సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర రావు సిబ్బందితో కలిసి శుక్రవారం ఉదయం వాహనాల తనిఖీ చేపట్టగా అందులో భాగంగా టాటా ఇంట్రా వాహనం తనిఖీ చేయగా రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించామని, వాహనంలో ఉన్న వారిని విచారించగా పాల్వంచ గ్రామానికి చెందిన మస్తానయ్య సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన పాకల నాగేశ్వరావు అనే వ్యక్తి దగ్గర 15 క్వింటాల రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి గల్లి నాగిరెడ్డి టాటా ఇంట్రా (టీఎస్ 05 యుఎఫ్ 3057) వాహనం ద్వారా తరలిస్తున్నామన్నారు. ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలించిన, గ్రామాల్లో చట్ట వ్యతిరేక చర్యలు (కోడి పందాలు, పేకాట) లకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు సంచరించినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు సర్వేశ్వరావు, నగేష్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-ఇల్లందు నియోజకవర్గ పరిధి టేకులపల్లి మండల కేంద్రంలోనీ లచ్చతండా గ్రామానికి చెందిన బానోత్ కృష్ణ కౌసల్య దంపతుల కుమారుడు పవన్ వివాహానికి ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియహరిసింగ్ నాయక్ హాజరై శుక్రవారం నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# మతసామ్రస్యాన్ని చాటుకున్న సారెపల్లి శేఖర్







**– రంజాన్ ఉపవాస దీక్షకులకు ఇఫ్తార్ విందు**
**– భారీ సంఖ్యలో పాల్గొన్న ముస్లిం సోదరులు**

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) -కులాలు వేరైనా మతాలు వేరైనా మేమంతా ఒక్కటేనని మరోసారి మతసామరస్యాన్ని చాటుకున్నారు. చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సారేపల్లి శేఖర్, వివరాల్లోకి వెళితే రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం సోదరులకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సారెపల్లి శేఖర్, ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కులాలు వేరైనా మతాలు వేరైనా తామంతా ఒకటేనన్నారు. నా చిన్ననాటి నుండి నేను ముస్లింలతో ఎక్కువగా స్నేహంగా ఉండేవాడినన్నారు. మా ఇంట్లో ఏ పండగలు జరిగిన వారు వచ్చేవారని వాళ్ళిళ్ళల్లో ఏ పండగలు జరిగిన మేము వెళ్లే వాళ్ళామని. ఇలా మేమందరం ఎప్పుడు సోదర భావంతోనే కలిసి ఉన్నామన్నారు. మాకు కులాలు మతాలతో సంబంధం లేదని మేమందరం ఒకటేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ షమీ హుస్సేన్, మాజీ అధ్యక్షులు యాకుబ్ అలీ, జాకీర్ హుస్సేన్, పఠాన్ ఈసూబ్, బోలే, ఇమ్రాన్ , వసీం, పాషా, ముక్తి అబ్దుల్ రెహమాన్, ముస్లిం మత పెద్దలు, యువకులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రామవరం అంబేద్కర్ భవన్లో ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ 116వ జయంతి వేడుకలు.



**–మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కొయ్యడ వెంకన్న, బరిగెల భూపేష్.**

కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన సింగరేణి కార్మిక ప్రాంతమైన రామవరం పట్టణంలో నీ మాదిగ సంక్షేమ సంఘం(అంబేద్కర్ భవన్) ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ 116 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాదిగ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ కొయ్యడ వెంకన్న, అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత బరిగెల భూపేష్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ బీహార్ రాష్ట్రంలోని చాంద్వా గ్రామంలో ఏప్రిల్ 5 ,1908 వ సంవత్సరంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి భారతదేశ ఉప ప్రధానమంత్రిగా పనిచేస్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు మరియు ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లు సాధించడం జరిగిందన్నారు . జగ్జీవన్ రావ్ 1935 లో అఖిల భారత అణగారిన వర్గాల కూటమి ఏర్పాటు చేశారని, 1936 నుండి 1986 వరకు భారత పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించి ప్రపంచ రికార్డు సృష్టించారని వారు తెలిపారు. బాబు జగ్జీవన్ రావు కి భారతరత్న ఇవ్వాలని ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు సామర్ల సమ్మయ్య , సావటి స్వామి, ఆవు నూరి సంజీవరావు, ఇండిగపల్లి శంకర్, కొత్తూరు మదనయ్య , మద్దికుంట గణేష్ , ఇల్లందుల పోచయ్య, అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం పార్లమెంట్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )- ఖమ్మం పార్లమెంటు స్థానాన్ని గెలిపించుకునే విధంగా బిజెపి కార్యకర్తలు పనిచేయాలని బిజెపి ఖమ్మం పార్లమెంట్ ప్రభారీ జె శ్రీకాంత్ కార్యకర్తలకు సూచించారు. కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కొత్తగూడెం అసెంబ్లీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ పరిధిలో. అన్ని పోలింగ్ భూత్‌లలో పోలింగ్ బూత్ అధ్యక్షులను, శక్తి కేంద్ర ఇన్చార్జిలను,పన్నా ప్రముఖ్ లను నియమించి, పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీ ని బలోపేతం చేసి ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గెలిపించే విధంగా కార్యకర్తలు,సానుభూతిపరులు, కృషి చేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ టి . నరేంద్ర బాబు, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ జల్లారపు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలంచెర్వు శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి పోనిశెట్టి వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి బైరి నిర్మల, స్టేట్ కౌన్సిక్ సభ్యులు పైడిపాటి రవీందర్, మండల అధ్యక్షులు గొడుగు శ్రీధర్,రాయుడు నాగేశ్వరరావు, భూక్య రాజేష్,రపాక రమేష్, ఎంపీటీసీ స్వాతి, జె స్వప్నా, కటికల రంజిత్, బీమాల్ జైన్, పాల్గొన్నారు.



# శ్రీ సీతారాముల కల్యాణ ముత్యాల తలంబ్రాల పోస్టర్ ఆవిష్కరణ

కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )- కొత్తగూడెం ఆర్టీసీ డిపో లో డిపో మేనేజర్ భాణాల. వెంక టేశ్వరావు శుక్రవారం శ్రీ సీతారాముల కల్యాణ ముత్యాల తలంబ్రాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డిపో మేనేజర్ శ్రీ బాణాల. వెంకటేశ్వరరావు 17 వ తేదీ న భద్రాచలంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ ముత్యాల గోటి తలంబ్రాలు ,రెండు ముత్యాలు టిఎస్ఆర్టిసి వారి లాజిస్టిక్ విభాగం ద్వారా తమ ఇంటి వద్దకే కేవలం 151/- రూపాయలకే చేరవేయబడతాయని పేర్కొన్నారు . ఎంతో ప్రత్యేకత ప్రాముఖ్యత ఉన్న ఈ గోటి తలంబ్రాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్టీసీ కౌంటర్లు కొత్తగూడెం-9154298599/9154298600, పాల్వంచ- 93473 40036,ఇల్లందు-8328018525,,చంద్రగొండ-9110730476 నంధు ఆన్లైన్ ,ఆఫ్ లైన్ బుకింగ్స్ సదుపాయం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిపో నుండి ఈ .సునీత,ఆర్.ఆర్.కె.ప్రసాద్, చారీ , మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బి . హనుమ,డిపో సిబ్బంది ,లాజిస్టిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఏరియా వర్క్ షాప్ షిఫ్టింగ్ సమస్యలపై హెచ్.ఓ.డి.,తో చర్చించిన ఐఎన్టియుసి

కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )- ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో ఏరియా వర్క్ షాప్, ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష , ఫిట్ కమిటీ, బ్రాంచ్ కమిటీ నాయకులు శుక్రవారం హెచ్.ఓ.డి.,తో వర్క్ షాప్ షిఫ్టింగ్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, కొత్త వర్క్ షాప్ సంబంధించిన పనులను వేగవంతం చేసి త్వరగా షిఫ్ట్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏరియా వర్క్ షాప్ హెచ్.ఓ.డి, మాట్లాడుతూ ఐఎన్టియుసి బ్రాంచ్ కమిటీ కొత్తగా ఎన్నికైన ఫిట్ కమిటీ నాయకులకు వారు అభినందనలు , శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ లో పనిచేస్తున్న ఉద్యోగుల పక్షాన ఉండి కార్మికుల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తామని ఉద్యోగుల సమస్యలను యాజమాన్యం, ఆదినాయకత్వం సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ తోమాట్లాడి పరిష్కారం చేస్తామన్నారు . ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ ఇంజనీర్లు బోడ శంకర్ ,టి. అనిల్, వై రవి, నాగ మోహన్, బ్రాంచ్ కార్యదర్శి మెంగాని అశోక్, ఐఎన్టియుసి ఫిట్ సెక్రెటరీ, ఎండి సత్తార్ పాష, జీ.కే ఓ,సి ఫిట్ కార్యదర్శి గోపు కుమార్, ఏరియా ట్రెజరర్ భీముడు, జయరాజ్, చందులాల్, కిరణ్ కుమార్,రహీం,బి గోపాల్, సముద్రాల శ్రీనివాస్, జి.వి.ల్ శ్రీనివాస్, తిరుపతి, దుర్గ ప్రసాద్, బాబుద్దిన్, శ్రీమన్నారాయణ, టిఆర్ఎస్ రాజు, కొప్పుల కుమార్, రామాచారి,పి, ప్రవీణ్ కుమార్, ఎస్ ప్రభాకర్, టి రమేష్, నరసింహారావు, ఈశ్వర్ రావు, దేవేందర్, మహేశ్వరరావు, అంకుష్, ప్రకాష్, పరశురాం, పి.ఆర్.సి.రెడ్డి, శ్రీకాంత్ శర్మ, శ్రీనివాస్, ఎల్ రాందాని, రాజేందర్, సత్య శివరాం, రాజలింగం, బాలరాజు, శ్రీనివాస్, సత్యనారాయణ రాజయ్య, శ్రీహరి, ఫిట్ కమిటీ మెంబర్, నాయకులు,కార్యకర్తలు, ఉద్యోగులు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



# బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడు-ముత్యాల విశ్వనాథం



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )- సంఘ సంస్కర్తగా, దళితుల పక్షపాతిగా బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు నేటితరానికి ఆదర్శమని లిసిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథంలి అన్నారు. భారత తొలి దళిత ఉప ప్రధానమంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా శు క్రవారం స్థానిక బస్ స్టాండ్ సెంటర్ లో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితుల అభ్యదయానికి అహర్నిశలు కృషి చేశారని, మహానీయుల్లో జగ్జీవన్ రామ్ ప్రముఖుడన్నారు. భారతదేశ తొలి ఉప ప్రధాన మంత్రిగా నిస్వార్ధంగా సేవలందించారని, మచ్చలేని నాయకుడిగా పేరు సంపాదించుకున్నాడన్నారు. నాలుగు దశాబ్దాలుగా పార్లమెంటేరియన్ గా ప్రజల పక్షాన వారి గళాన్ని వినిపించి ప్రజలు, నిమ్నజాతి సంక్షేమకోసం అహర్నిషలు కృషి చేశారన్నారు. అసమానతలు లేని సమాజ స్థాపనకోసం జగ్జీవన్ రామ్ పరితపించాడని అన్నారు. అయన అందించిన సేవలకు గుర్తింపుగా దేశ ప్రజలు బాబూజీగా నామకరణం చేశారన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని కులరక్కసిని పారద్రోలేందుకు కృషి చేయాలని, రాజ్యంగం కల్పించిన హక్కులను పరిరక్షించుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు, శేనగరపు శ్రీనివాసరావు, ఎస్కె పాషా, సత్యనారయణ, జకరయ్యలి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌జిఎఫ్ ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫాలు పంపిణీ



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్ )-ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్(ఎస్ జి ఎఫ్ )ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో ఎస్ జి ఎఫ్ భద్రాద్రి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లోగాని శ్రీనివాస్, మహమ్మద్ ఖాసీం సారధ్యంలో శుక్రవారం కొత్తగూడెం మున్సిపాలిటీలోని న్యూ గొల్లగూడెంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ ఉమెన్స్ గిల్డ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ నూరిమెహరు న్నిసా, ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల శ్వేత,కోశాధికారి సోనా,ముఖ్య సలహాదారు లు జ్యోతిరాణి, జరీనా బి, కనకదుర్గ, సభ్యులు అంజలి,ఉమా, బొడ్డు కవిత కళ్యాణి, శ్రీ లత, చిట్టిమల్ల బ్రహ్మం చారి, విజయ్ కుమార్, బొడ్డు శ్రీనివాస్, డింపుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడు తుక్కుగూడలో జరిగే జనజాతర సభను జయప్రదం చేయాలి- కొత్వాల



పాల్వంచ ˇ,సూర్య (మేజర్ న్యూస్ )- పార్లమెంట్ కు జరగనున్న ఎన్నికలకు జాతీయ స్థాయిలో ఎన్నికల శంఖారావంగా తుక్కుగూడలో జరగనున్న జనజాతర సభను పాల్వంచ నుండి కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి వెళ్లాలని లిడి సి ఎం ఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శు క్రవారం పాల్వంచ అయ్యప్పనగర్ లోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ జనజాతర సభలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏ ఐ సి సి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు, పార్టీ కేంద్ర, రాష్ట్ర అధినాయకులు, పార్లమెంట్ అభ్యర్థులు హాజరుకానున్నారన్నారు. ఈ సభలో కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయి మేనిఫెస్టో విడుదల చేయడం తోపాటు అధికారంలోకి వస్తే అమలుచేయనున్న ఐదు గ్యారంటీలను రాహుల్ గాంధీ ప్రకటించనున్నారని కొత్వాల తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పాల్వంచ నుండి అధిక సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు హాజరుకావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఎల్ డి ఎం కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, నాయకులు బాలినేని నాగేశ్వరరావు, భూక్య గిరి ప్రసాద్, హెచ్ మధు, నాగిరెడ్డి, చాంద్ పాషా, పాబోలు నాగేశ్వరరావు, ధర్మసోత్ ఉపేందర్, ఉండేటి శాంతివర్ధన్, పైడిపల్లి మహేష్, వానపాకుల రాంబాబు, అరిగే గోపి, శిరసాని రమణ, అజ్మీరా బాబూ నాయక్, పొట్టి వెంకటేశ్వర్లు, బట్టు లక్ష్మణ్, కొండా కోటేశ్వరరావు, ఆశాలు, గడదీసి ప్రభాకర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో పూర్ణాహుతి, చక్రస్నాన కార్యక్రమం.





పాల్వంచరురల్ ˇ,సూర్య (మేజర్ న్యూస్ )- పట్టణంలోని శ్రీనివాసకాలనీ శ్రీనివాసగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం (గుట్ట) శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం మరుసటి రోజు అనగా ఈ రోజు ఆదివారం ఉదయం 9.30 ని?ల నుండి వార్షికోత్సవంలో భాగంగా ఆలయ అర్చకులు వణిరాజచార్యులు, సౌమిత్రి రామాచార్యులు, హరిచార్యులు, మణిదీపచార్యులు, వరుణ్ తదితర వేద పండితులు వేదమంత్రాలతో పూజలు నిర్వహించి మహా పూర్ణాహుతి కార్యక్రమం, స్వామివారికి చక్రస్నాన కార్యక్రమం అనంతరం వచ్చిన భక్తులకు అయ్యగార్లచే మహాదాశీర్వచనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం ఇక్కడికి రావడం మాచే కళ్యాణ క్రతువు నిర్వహించడం మాకు ఎంతో ఆనందాయకంగా ఉందని వేదపండితులు తెలిపారు .ఈ కార్యక్రమంలో భక్త సమాజ మండలి అధ్యక్ష, కార్యదర్శులు ఆరుట్ల లక్ష్మణా చార్యులు, ధర్మపురి రాము, సలహా మండలి సభ్యులు మిట్లపల్లి నరిసింహారావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, ఓం ప్రకాష్ మంత్రి, ప్రచార కార్యదర్శి జిన్నె రమేష్, భక్త సమాజ మండలి కార్యవర్గ సభ్యులు ఆకుల సత్యవతి, నాయిని సందీప్, మహిళా కమిటి సభ్యులు, సేవాదళ్ సభ్యులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్-5, 6 దశలలో "బాబూ జగ్జీవన్ రాం" జయంతి ఉత్సవాలు





పాల్వంచ సూర్య మేజర్ న్యూస్) -కెటీపీఎస్-వి స్టేజి ఎంసీఅర్ హాల్ నందు చీఫ్ ఇంజనీర్ . ఎం . ప్రభాకర్ రావు అద్వర్యంలొ బాబూ జగ్జీవన్ రాం 116 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కేటీపీఎస్ 5, 6 దశల చీఫ్ ఇంజనీర్. ప్రభాకర్ రావుగారు "బాబూ జగ్జీవన్ రాం" ట్రపటానికి పూలమాల అలంకరించి పుశ్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించటం జరిగింది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సుధీర్గ కాలం రాజకీయాలలో ఉండి నిబధతతొ ప్రజాసేవ చేసిన జగ్జీవన్ రాం స్పూర్తితొ కార్మికులు, ఇంజనీర్లు పనిచేసి సంస్థకు అలాగే రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో కేటీపీ ఎస్-5, 6 దశల ఎస్ ఈ లు వీ . వెంకటేశ్వర్లు, టీ. సత్యనారాయణ. పి . కృష్ణ. బీ . మొక్షవీర్, డీ వై. సి .సి .ఏ పి . రామా రావు, ఇంచార్జి ఎస్ ఈ . ఎన్ రాంబాబు, ఎస్ టి ఎఫ్ ఎస్ ఐ . శ్రీనివస్, వెల్ ఫేర్ ఏ డీ ఈ భాగం. రాధా కృష్ణ,కేటీపీఎస్-5,6 దశల కార్మికులు, ఇంజనీర్లు, అధికారులు మరియు ఆర్టిసన్ లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .



# ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు.

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )-పట్టణ పరిధిలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా విగ్రహానికి షెడ్యూల్ కులాల హక్కుల సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా జగజీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు .ఈ కార్యక్రమంలో ఎస్సి నాయకులు కాల్వ భాస్కర్, కాల్వ ప్రకాష్ రావు, దండోరా శ్రీను వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.



# దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అటవీ ఉద్యోగుల నిరసన

లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )-పాల్వంచ డివిజన్ ములకలపల్లి మండలం లో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పూర మీద దాడికి నిరసనగా జిల్లా అధికారి కిష్ట గౌడ్ రిని కలిసి క్షేత్ర స్థాయిలో విధులు నిర్వర్తించుట కష్టంగా ఉందని, అట్టి పరిస్థితులను గౌరవ డి ఎఫ్ఓ కి శుక్రవారం తెలపటం జరిగింది . అటవీ సిబ్బంది పై దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అటవీ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని, ఇలాంటి అమానుష చర్యను ప్రతి ఒక్కరూ ఖండించాలని పేర్కొన్నారు .గాయపడిన పూర వైద్య ఖర్చులు ప్రభుత్వం భరించాలని, క్షేత్ర స్థాయిలో పనిచేసే ఉద్యోగులకు భరోసా కల్పించి ,మనో ధైర్యం కలిగించేలా ఉన్నతాధికారులు , ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని డి ఎఫ్ ఓ ని కోరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు రామకృష్ణ, భాగ్య, గోవిందు, కిషన్, శోభన్, నరేష్, సురేష్,తదితరులు పాల్గొన్నారు.



## శాంతి స్వరూప్ లేరనే వార్త బాధాకరం

### - మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



ఖమ్మం సూర్య ప్రతినిధి

ఖమ్మం : తెలుగు భాషలో మొదటి టెలివిజన్ న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ ఇక లేరనే వార్త ప్రతి ఒక్కరిని కలిచి వేస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆయన దూరదర్శన్ లో వార్తలు చదివే తీరు ప్రతి ఒక్కరి హృదయాలకు హత్తుకునేదన్నారు. దూరదర్శన్ పేరు చెప్పగానే ఆయన పేరే గుర్తొచ్చేదని, శాంతి స్వరూప్ చదివే వార్త బాధకరమైనదైన... సంతోషకరమైనదైన ఆయన హవా భావాల్లోనే తెలిసేదని పేర్కొన్నారు. ఆయన ఆదర్శప్రాయమైన జీవితం నేటి యువతకు స్ఫూర్తి దాయకమని తెలిపారు. రెండు రోజుల క్రితం అనారోగ్యంతో గుండె పోటుకి గురై ఈరోజు (శుక్రవారం) తుదిశ్వాస విడిచారని తెలిసిందని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతని తెలియజేస్తున్నట్లు మంత్రి పొంగులేటి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎలక్ట్రిక్ బైక్ షోరూంను ప్రాంభించిన ప్రసాద్ రెడ్డి





కూసుమంచి:సూర్య న్యూస్

మండల కేంద్రం లో ప్రధాన రహదారి వెంట ఏర్పాటు చేసిన జీ & టీ ఈవీ ఎలక్ట్రిక్ బైక్ షోరూం ను కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. స్వయంగా ఓ బైకును నడిపి.. అంతా శుభం జరగాలని ఆకాంక్షించారు. రైతులు, చిరు వ్యాపారుల సౌకర్యార్థం అందుబాటులోకి తెచ్చిన హెవీ లోడ్ బైక్ లను కూడా పరిశీలించారు. మంచి ఆదరణ పొంది.. పేరు గడించాలని ఆయన ఆకాంక్షించారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి





ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్

ఏప్రిల్ 5 ఖమ్మం : ఎస్సిఎస్టిబీసీ మైనారిటీ మహాసేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు మంద సంజీవరావు ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భముగా ఎన్టీఆర్ సర్కిల్లో ఉన్న జగ్జీవన్ రావు విగ్రహంనకు పూలమాలలతో మంద సంజీవరావు ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎస్సిఎస్టిబీసీ మైనారిటీ మహిళా అధ్యక్షురాలు దేవరకొండ కళ్యాణి, ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెగ్గళం రాధాకృష్ణ , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహాసేన ఖమ్మం జిల్లా గౌరవాధ్యక్షులు కంచర్ల దయాకర్, ఖమ్మం టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మారపాక పృథ్వి, ఖమ్మం రూరల్ మండలం అధ్యక్షుడు చిన్ని దేవిడి , రవి కిరణ్, ఎస్సి, ఎస్టి, బీసీ మైనారిటీ ఎస్సి సెల్ రఘునాధపాలెం మండల అధ్యక్షులు కంచర్ల మోహన్, ఎస్టి సెల్ రఘునాధపాలెం మండల అధ్యక్షులు జోసఫ్ నాయక్, కూరపాటి సామ్యూల్, గుండ్ల విజయ భవాని, మర్రి నాగేశ్వరరావు మరియు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని గణముగా నిర్వహించారు.

## జిల్లాలో తుంబూరు దయాకర్ రెడ్డి పర్యటన













ఖమ్మం సూర్య రూరల్ న్యూస్

తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జిల్లాలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఎర్రుపాలెం, మధిర, బోనకల్, ఖమ్మం నగరం, ఖమ్మం రూరల్ మండలాల్లో జరిగిన పలు వివాహాది శుభకార్యక్రమాలకు హాజరయ్యారు. నూతన దంపతులకు ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ఆయా నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జామా మసీదులో నామ ఎన్నికల ప్రచారం

### -దుకాణాల్లో ప్రచారం

### -ముస్లిం లకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన నామ నాగేశ్వరరావు





ఖమ్మం సూర్య రూరల్ న్యూస్

ఖమ్మం కస్బా బజార్ లోని జామా మసీదులో శుక్రవారం ముస్లిం సోదరులతో కలిసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ సోదరులందర్నీ ప్రత్యేకించి కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తనకు ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. విడి విడిగా ముస్లిం సోదరులను కలిసి ఓట్లు అడిగారు. ఈ సందర్భంగా సమీపంలోని వివిధ దుకాణాల వద్దకు కూడా వెళ్లి నామ ఓట్లు అభ్యర్ధించారు. తనకే ఓటు వేసి, మెజార్టీతో గెలిపించాలని నామ వారిని కోరారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ సోదరులందరికీ నామ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు ఖమర్, తాజుద్దీన్, ఫిరోజ్, మగ్బుల్ , పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి..



ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ జయంతిని త్రివేణి పాఠశాలలో వేడుకగా జరుపుకున్నారు ఈ సందర్భంగా జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ జగజీవన్ రామ్ జాతికి చేసిన సేవ మరో లేనిదని ఆయన జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహనీయుల జయంతి వర్ధంతి వేడుకలను జరుపుకోవడం వారిని గుర్తు చేసుకోవడం వారి మార్గంలో నడవడం భావితరాలకు అత్యంత ఆవశ్యకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దుకాణాల్లో ఎంపీ నామ ఎన్నికల ప్రచారం



ఖమ్మం సూర్య న్యూస్

ఖమ్మం కస్బా బజార్ లో శుక్రవారం మధ్యాహ్నం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్ధి నామ నాగేశ్వరరావు స్థానిక ముస్లిం మైనారిటీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జామా మసీదు ప్రాంతంలో ఉన్న వివిధ దుకాణాల్లోకి వెళ్లి ఓట్లు అభ్యర్దించారు.గతం ఎన్నికల్లో మంచి మెజార్టీ తో గెలిపించి పార్లమెంట్ కు పంపిస్తే జిల్లా వాణిని లోక్ సభలో వినిపించి, జిల్లా అభివృద్ధికి కృషి చేసిన తనను మళ్లీ మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు తాజుద్దీన్, ఖమర్, ఫిరోజ్, మగ్బుల్ తదితరులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్‌కు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఘన నివాళి





**కూసుమంచి: సూర్య (మేజర్ న్యూస్):**
భారత తొలి ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని పాలేరు లోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆనాడు బడుగు, బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అర్హులందరికీ ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ ఫలాలు అందబోతున్నాయని అన్నారు. పార్టీ శ్రేణులతో సమావేశం: కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమావేశమై ముచ్చటించారు. అందరి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం వారితోనే కలిసి భోజనం చేశారు. పొంగులేటి యువసేన కబడ్డీ పోటీల బ్రోచర్ ఆవిష్కరణ జీళ్ళ చెరువులో శ్రీరామనవమిని పురస్కరించుకుని ఈ నెల 14, 15, 16 వ తేదీలలో నిర్వహించనున్న పొంగులేటి యువసేన కమిటీ కబడ్డీ పోటీల బ్రోచర్ ను కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. పాలేరులోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఈ మేరకు నిర్వాహకులతో మాట్లాడారు. విజయవంతంగా పోటీలు నిర్వహించాలని సూచించారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మంత్రి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
మండల పరిధిలోని చొప్పకట పాలెం గ్రామానికి చెందిన చింతకాయల కొండలరావు–సౌభాగ్యమ్మ దంపతుల తనయుడు చింతకాయల వంశీకృష్ణ–అరుణా దేవి వివాహ వేడుక బోనకల్ లోని ఎస్ డి అర్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగింది. ఈ వివాహ వేడుకకు హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోటా రాంబాబు నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు, బోయిన శేఖర్ బాబు, బొగ్గవరపు సోమయ్య, పోలబోయిన శ్రీకాంత్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఉమ్మినేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి శీనన్న అందరికీ అండగా ఉంటారు..

### - కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి

### - సాయి గణేష్ నగర్ కార్యాలయం లో స్థానికులతో సమావేశం

**ఖమ్మం సూర్య రూరల్ న్యూస్**
ఖమ్మం రూరల్: రాష్ట్ర మంత్రి పొంగులేటి శీనన్న ప్రజలందరికీ అండగా ఉంటారని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయి గణేష్ నగర్ లోని పార్టీ కార్యాలయంలో నాయకులు, స్థానిక ప్రజలతో మాట్లాడారు. ఏ సమస్య ఉన్నా నేరుగా వచ్చి శ్రీనన్న కు చెప్పొచ్చని అన్నారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి జరుగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ సాయి గణేష్ నగర్ అభివృద్ధి కమిటీ బాధ్యులు ప్రసాద్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. శీనన్న దృష్టికి తీసుకెళ్ళి తాగునీటి సమస్య లేకుండా చూద్దామన్నారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గణంగా జగజ్జివన్ రాయ్ జయంతి వేడుక...

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...**
మండలంలోని చిన్నగోపతి గ్రామంలో మాజీ ఉపముఖ్యమంత్రి,కేంద్ర రక్షణ ,రైల్వే శాఖ మంత్రి జగజ్జివన్ రాయ్ జయంతి వేడుకను గణంగా నిర్వహించారు.గ్రామంలో ఎస్సి కాలనీ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జయంతి వేడుకలో సామాజిక సేవకర్తలు దునుకు.వేలాద్రి,జిల్లా.మహేష్ పాల్గొని జగజ్జివ రాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ...కేంద్రంలో ఉప ప్రధానిగా,వివిధరాజాధికార పదవులు ఉన్న సమయంలో బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నత కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని ప్రభుత్వాని కోరిన సంఘటనలు మరువలేమని అన్నారు.రక్షణ శాఖ మంత్రిగా పనిచేసిన తను మహిళల రక్షణ కోసం చట్టాల రూపకల్పనకు పాటుపడిన వ్యక్తిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యూత్ పాల్గొన్నారు.



## నూతన వధువరులను ఆశీర్వదించిన ' తుంబూరు '



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
మండల కేంద్రమైన బోనకల్ లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బండి వెంకటేశ్వర్లు, వెంకటరమణ దంపతుల తనయుడు బండి గోపి చంద్, ఇందుప్రియ ల వివాహ వేడుక శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు ఇంఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై నూతన వధు వరులను అశీర్వదించి పట్టు వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన వధువరులను అశీర్వదించిన వారిలో నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, డా. కోట రాంబాబు, గాలి దుర్గారావు, ఉమ్మనేని కృష్ణ భూక్య సైదా నాయక్, ధారగాని నారాయణ భాగం నాగేశ్వరరావు, బీరెల్లి కృష్ణ, బీరెల్లి వాసు, బోయినపల్లి మురళి, తోటకూర వెంకటేశ్వర్లు తమ్మారపు వెంకటేశ్వర్లు, తమ్మారపు బ్రహ్మం గుండపనేని సుధాకర్ రావు, పోటు వెంకటేశ్వర్లు దొండపాటి నాగేశ్వరరావు, చావా హనుమంతరావు తదితరులు ఉన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్)**
: స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త , భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కొనియాడారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశంలోని షెడ్యూల్ కులాల అణగారిన వర్గాల హక్కులతో పాటు అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు . ఈ కార్యక్రమంలో గార్లపాడు ఎంపీటీసీ ముక్కపాటి అప్పారావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకిన పవన్, సిపిఐ మండల నాయకులు బోళ్ళ ప్రసాద్ రావు, వెంగళ సాగర్, మొండితోక రాజేష్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబూ జాగ్జీవన్ రామ్ జయంతి

### -జెఎస్ఎస్ డైరెక్టర్ వై రాధాకృష్ణ



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**
ఏప్రిల్ 5 ఖమ్మం నగరం జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా స్థానిక ఖమ్మం పట్టణంలోని ప్రశాంతి నగర్, ఖానాపురం గ్రేయిన్ మార్కెట్ నందు డైరెక్టర్ పాల్గొని బాబూ జాగ్జీవన్ రామ్ ఫోటోకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా గొప్ప రాజకీయవేత్తగా సామాజిక సమానత్వం కోసం తన జీవితకాలం పోరాటం చేసిన సంస్కరణ శీలిగా భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగజ్జీవన్ రామ్ అని అన్నారు భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని సమాజ హితం కోసం వారు చేసిన సేవలు మహోన్నతమైనవని జెఎస్ ఎస్ ఖమ్మం జిల్లా డైరెక్టర్ వై. రాధాకృష్ణ తెలిపారు తన సుదర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉపప్రధాని పదవితో పాటు పలు మంత్రిత్వ శాఖలు చేపట్టి ఆయా రంగాల్లో తనదైన ముద్రను భారతదేశ పురోభివృద్ధికి పునాదులు వేసారని గుర్తుచేశారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వై. రాధాకృష్ణ, జెఎస్ఎస్ స్టాఫ్ రిసోర్స్ పర్సన్ శాంతి, జాస్మిన్, అరుణ, అనిత జెఎస్ఎస్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలను వ్యతిరేకించాలి

## -రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## -వ్యకాస జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, అద్యక్షులు మెరుగు సత్యనారాయణ



**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాలను వ్యతిరేకించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వైరా రూరల్, వైరా టౌన్, కొణిజర్ల మండలాల సంయుక్త సమావేశం స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో వ్యకాస వైరా మండలం కార్యదర్శి తూము సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయ కార్మికులు, ఉపాధి కార్మికులు, దళితులు, పేదలకు తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు. పేదలు తినే ఆహారం మీద ఆంక్షలు పెడుతుందని, పనిచేసే చోట కనీస సౌకర్యాలు కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం చట్టాలు నీరు కార్చి సంపన్నులక్న ఊడిగం చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే నూటికి 60 శాతం వ్యవసాయ ఆధారంగా పనిచేస్తున్న చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలకు పని లేకుండా చేయడం కోసం రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చిందని విమర్శించారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో నూతన జీవోల ద్వారా రెండు పూటలా పని పద్ధతులు ప్రవేశపెట్టిందని, డ్రోన్ సిస్టం ద్వారా పని పర్యవేక్షిస్తూ రోజు కూలి 150 రూపాయలకు మించి ఇవ్వటం లేదని అన్నారు. గత రెండు సంవత్సరాల నుండి రద్దు చేసిన సమ్మర్ అలవెన్సులను పునరుద్ధరించాలని, రోజు కూలి కేరళ తరహాలో 600 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలైన మంచినీళ్లు, మెడికల్ కిట్టు, టెంట్లు ఏర్పాటు చేయాలని, బిజెపి అధికారంలోకి వచ్చాక గ్రామీణ ఉపాధికి ఏటేటా బడ్జెట్ తగ్గిస్తూ కూలీల సంఖ్యను కుదిస్తుందని, కేంద్ర బడ్జెట్లో మూడు లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. తదితర డిమాండ్ల సాధన కోసం ఉపాధి కూలీలు ఐక్యంగా పోరాడాలని, ఏప్రిల్ 14న రాజ్యాంగ పితామహుడు అంబేద్కర్ జయంతి గ్రామ గ్రామాన జరపాలని, మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపిని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగానికి బిజెపి తెచ్చిన పేను ప్రమాదాన్ని దళితులు, పేదలందరికీ తెలియజేయాలని సూచించారు. ఉపాధి సమస్యలు పరిష్కారం కోసం ఏప్రిల్ 21న ఖమ్మంలో జరుగు జిల్లా స్థాయి సదస్సుకు ఉపాధి మెట్లు, వాచర్లు, కూలి మేస్త్రిలు హాజరుకావాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షులు మేరుగు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్, మున్సిపల్ పట్టణాలలో కూడా ఉపాధి పనులు ప్రవేశపెట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు కూలీలకు సంవత్సరానికి రూ" 12,000, ప్రతి మహిళకు నెలకు రూ" 2500, పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇండ్లు, సాగు భూములు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తాళ్లపల్లి కృష్ణ, సంఘం జిల్లా నాయకులు చింతపల్లి ప్రసాద్, బోలమాల యోహాను, సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, షేక్ రెహనా, షేక్ మజీద్ బి, ఎస్.కే ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పథకాలు అమలు చెయ్యటములో విఫలమయ్యింది

## – ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత గ్యారంటీ పథకాలతో అధికారంలోకి వచ్చిందని వంద రోజుల్లోనే పథకాలు అమలు చేయడంలో విఫలమైందని ప్రభుత్వ పనితీరు బయటపడిందనిఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరావువిమర్శించారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికలపై బి ఆర్ ఎస్ పార్టీ మండల స్థాయి సమావేశం నిర్వహించారు సమావేశంలో ఎంపీ నామా నాగేశ్వరరావు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీ తాతా మధు మాజీ ఎమ్మెల్యేలు బానోత్ మదన్ లాల్ రాములు నాయక్ పాల్గొన్నారు బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా చిత్రపటానికి ఎంపీ నామ ఎమ్మెల్సీ తాత మధు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత ప్రకటనలతో అధికారం చేపట్టిందని విమర్శించారు మోసపూరిత మాటలకు రాష్ట్ర ప్రజలు నమ్మి మోసపోయారు వంద రోజుల్లో 6 గ్యారంటీ పథకాలు ఇస్తామని హామీ ఇచ్చి అవి అమలు చేయడంలో విఫలమైం దని విమర్శించారు వంద రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు ప్రజలకు అర్థమైంది రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ ఓడిపోయిందని పార్టీ కార్యకర్తలు బాధపడవద్దు రాబోయే ఎన్నికలు టిఆర్ఎస్ పార్టీకి కలిసి వచ్చే రోజులు అని అన్నారు రాబోయే పార్లమెంటు ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ





విజయం సాధించటం ఖాయం అని అన్నారు పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థు లను గెలిపిస్తే పార్లమెంట్లో తెలంగాణ వానిని వినిపిస్తాం వచ్చే పార్లమెంట్ ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్ని కల్లో వర్గాలకతీతంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పనిచ యాలి రాష్ట్రంలో జిల్లాలో సాగు నీరు తాగునీరు లేక రైతులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు వారి సమస్యలు పట్టించుకునే నాధుడే లేడు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి రైతులను పేదలను ఆదుకోవాలి బిఆర్ఎస్ పార్టీ జాతీయ నేత కేసిఆర్ పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది పది సంవత్సరాల పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందని అన్నారు మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ రాములు నాయక్ కొండ బాల కోటేశ్వరరావు ప్రజాప్రతినిధులు మండల నాయకులు పాల్గొన్నారు.

# బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

## -తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఆద్వర్యంలో జయంతి వేడుకలు



**ఖమ్మం సూర్య)మేజర్ న్యూస్)**

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్116 జయంతి ఉత్సవాలను తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ ఆద్వర్యంలో లో ఘనంగా నిర్వహించారు. మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాపు జకజీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి తెలంగాణ మాదిగ కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న అవార్డు ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఖమ్మం జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రావు 116వ జయంతి ఉత్సవాలను ఖమ్మం జిల్లా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 27 ఏళ్లకే శాసనమండలి సభ్యుడుగా ఎన్నికై అతి చిన్న వయసులోనే శాసనమండలి సభ్యుడుగా ఎన్నికై రికార్డు సృష్టించిన స్వతంత్ర సమరయోధుడు 33 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా ఉంటూ భారతదేశ ఉప ప్రధానిగా చాలా కాలం పనిచే చేసిన వ్యక్తి దేశంలో ప్రజారాజ్య నిర్మాణానికి కృషిచేసి వ్యక్తి ఆయనే భారతదేశ అమూల్య రత్నంగా పిలవబడే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు. ఆయన జీవితకాలం 78 ఏళ్ళు అయితే అందులో 52 ఏళ్లు రాజకీయ జీవితం గడిపిన మహా వ్యక్తి అందుకే పొలిటికల్ కింగ్ మేకర్ అని పిలుస్తారన్నారు. చరిత్రలో ఎంతోమంది రాజకీయ జీవితం లో ఉన్న చరిత్ర గతిని సాధించిన వారు అది కొద్ది మంది ఉంటారని, సానుకూల దృక్పథం విశిష్టమైన అధ్యయనం ఆత్మవిశ్వాసం ఒప్పించే గుణం గొప్ప మేధాశక్తి ఏప్రిల్ 5వ తారీఖున డాక్టర్ బాబు జగ్జీవన్ రావు కు ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిశాల వెంకన్న మాదిగ రాష్ట్ర మహిళా కన్వీనర్ బెల్లంకొండ శ్యామల మాదిగ ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుపెల్లి శ్రీనివాస్ మాదిగ జిల్లా అధికార ప్రతినిధి దుప్పటి ప్రకాష్ బాబు మాదిగ జిల్లా ప్రచార కార్యదర్శి కనకపుడి వీరస్వామి మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు జెర్రిపోతుల నరేష్ మాదిగ స్టూడెంట్ యూనియన్ అధ్యక్షులు కొత్తపల్లి మధు మాదిగ చెరుకుపల్లి చిన్న బద్రి మాదిగ కొండ వెంకటేశ్వర్లు పోకల వెంకన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి గ్రామంలో గండి యాదన్న స్మారక భవనం...

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 5) మండలంలోని మంచి సంపాదించుకొన సీపీఐ(ఎంఎల్) నాయకులు అమరజీవి గండి యాదగిరి(యాదన్న) స్మారక భవనంను సింగరేణిలో నిర్మించనున్నట్లు సీపీఐ(ఎంఎల్) మాస్‌ల్కెన్ సింగరేణి,కామేపల్లి సంయుక్త మండలాల కార్యదర్శి గుమ్మడి సందీఫ్, సహాయ కార్యదర్శి ఎన్వీ రాకేష్,గుగులోత్ తేజా నాయక్‌లు తెలిపారు. శుక్రవారం సింగరేణిలో జరిగిన మాస్‌ల్కెన్ సమావేశంలో వారు మాట్లాడుతూ కారేపల్లి,కామేపల్లి ప్రాంతాల్లో అవేక ప్రజాపోరాటాలలో ప్రత్యక్షంగా పాల్గని ప్రజా సమస్యలను పరిష్కరించారన్నారు. నిర్భంధాలు,జ్కెలు



జీవితాన్ని ఎదుర్కొని ప్రజా ఉద్యమాలను నిర్మించారని కొనియాడారు. అనారోగ్యంతో అమరుడ్కెన యాదన్న స్మృతికి చిహ్నంగా సింగరేణిలో ప్రజా పోరాటాల వేదికగా భవనం నిర్మించటం జరుగుతుందన్నారు. భవన శంకుస్థాన 6వ తేదిన నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో మాస్ ల్కెన్ నాయకులు రావుల నాగేశ్వరరావు, పులకాని సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద వాడికి నిజమైన స్ఫూర్తి బాబు జగ్జీవన్ రావ్

## -దళిత సంఘాల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



**కల్లూరు ఏప్రిల్05(సూర్య న్యూస్)**

దేశం లోని నేటి పేద దళిత వర్గాలకు నిజమైన స్ఫూర్తి బాబు జగ్జీవన్ రావ్ అని దళిత సంఘాల నేతలు అన్నారు. శుక్రవారం నాడు భారత మాజీ ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 116 వ జన్మ దిన వేడుకలను కల్లూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు .బీహార్ లోని ఒక సామాన్య పేద దళిత కులం లో పుట్టి జీవితం లో ఎదురైన ప్రతి కష్టాల్ని అవమానాలను అధిగమించి భారత దేశ ఉప ప్రధానిగా ఎదిగిన ఆయన జీవితం తనలాంటి ఎందరికో ఆదర్శం అన్నారు.కాంగ్రెస్ పార్టీ లో కీలక నాయకుడుగా ఎదిగి పార్టీని బలోపేతం చేయడం లో కీలక పాత్ర పోషించారు అని చెప్పారు. అదే క్రమం లో కేంద్ర మంత్రి గా పలు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకొని ప్రపంచానికి భారత దేశ సత్తాను తెలిపి అంతర్జాతీయ స్థాయిలో ఒక గొప్ప నాయకుడు గా గుర్తింపు పొందారు. తాను రూపొందించిన అనేక పాలసీ లు నేటికీ ఎందరికో ఆదర్శమని తెలిపారు. ఒక దళిత నాయకుడిగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తాను తీసుకున్న పాలనా పరమైన నిర్ణయాల తో తనదైన చెరగని ముద్ర భారత రాజకీయాల్లో వేసి తన రాజ నీతిజ్ఞతను చాటుకున్నారు అని తెలిపారు. ఆయన వారసురాలిగా, ఉన్నత విద్యా వంతురాలిగా, భారత దేశ లోని అత్యున్నత కేంద్ర సర్వీస్ లలో ఒకటైన భారత విదేశాంగ శాఖ అధికారిగా ఎన్నికై పలు దేశాల్లో భారత రాయబారి గా పనిచేసి దేశ గౌరవాన్ని ఆయా దేశాల్లో ఇనుమడింప చేశారని దళిత సంఘాల నాయకులు తెలిపారు.అనంతరం ఆమె పార్లమెంట్ సభ్యురాలిగా ఎన్నికై, దేశ అత్యున్నస్థితికి అంటే ప్రపంచం లోని అతిపెద్ద ప్రజాస్వామ్య చట్ట సభ అయినటు వంటి పార్లమెంట్ కు స్పీకర్ గ పని చేసి తండ్రికి తగ్గ తనయగా స్వర్గీయ బాబు జగజ్జీవన్ రామ్ కీర్తిని ఇనుమదింప చేశారని తెలిపారు. అనంతరం నిరుపేదలకు అల్పాహారంగా పులిహోర అందించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేశానికి, అణగారిన వర్గాలకు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను మరువలేమని అన్నారు. ఆయన జీవితం ఎంతోమంది జీవితాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాడటంలో సందేహం లేదని తెలిపారు. అటువంటి మహనీయుని జయంతి వేడుకలను దళిత సంఘాల ఐక్యవేదికగా నిర్వహించడం గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగట్ల కోటేశ్వరరావు, యంగల సురేష్, పరిగడుపు రాము, మేకతోట్టి పుల్లయ్య, బైర్ల కాంతారావు, కంచపోగు సురేష్, యంగల వెంకటేశ్వర్లు, కొత్తపల్లి వెంకటి, ఖమ్మంపాటి పుల్లారావు, కొరకొప్పు ప్రసాద్, రాయల సుందరం, మండల నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నున్నా రామకృష్ణ జన్మదిన వేడుకలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తుపల్లి మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ నున్నా రామకృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలోని లంకపల్లి నున్న యువసేన ఆధ్వర్యంలో కేకును కత్తిరించి మిఠాయిలు పంచుకొని నున్నా రామకృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలో పలు గ్రామాల్లో నున్నా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నున్నా అభిమానులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మామిళ్ళ సత్యనారాయణ నున్నా యువసేన అధ్యక్షులు ఇంజమల్ల రాజు, మస్తాన్ వలి, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, నున్నా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని వివిధ గ్రామాలలో మాజీ ఉప ప్రధాని, పముఖ సంఘ సంస్కర్త డాక్టర్.బాబు జగ్జీవన్రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండలం లోని బైరవునిపల్లి లో విగ్రహం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో పెద్దపాక వెంకటేశ్వరరావు,మాతంగి రాజా.పెద్దపాక వెంకటేశ్వర్లు, గుండు సైదులు, బచ్చలకూరి వెంకటేశ్వరు, పెద్దపాక ముత్తయ్య, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.నేలకొండపల్లి మండల కేంద్రంలో కెవీపీఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమం ను నిర్వహించారు. పగిడికత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. రాజేశ్వరపురం,పైనంపల్లి... సింగారెడ్డిపాలెం తదితర గ్రామాలలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు.

## శానిటేషన్ విధులను పర్యవేక్షించిన మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్

### -సంపత్ కుమార్

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



ఏప్రిల్ 5 ఖమ్మం నగరం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ సంపత్ కుమార్ శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి విజిట్ కొచ్చిన అసిస్టెంట్ కమిషనర్ ఇన్ టైంలో లేని జవాన్లు ఎస్సైలు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అతి తక్కువ కాలంలో ఎక్కువ తెలుసుకొని అపారమైన అనుభవంతో ఉన్న సంపత్ కుమార్ అసిస్టెంట్ కమిషనర్ ప్రత్యేకంగా ఖమ్మం శానిటేషన్ ముందంజలో ఉండాలని ఎంతో శ్రద్ధతో పట్టుదల కృషితో వారి సేవలు ఖమ్మం కార్పొరేషన్ కు అందిస్తున్నారు వారు ఖమ్మం ప్రజల పట్ల మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్లు సహృదయంతో ఎవరికి ఇబ్బందులు రాకుండా సాఫీగా శాంటేషన్ వర్క్ జరగాలని అన్ని నగరాలకు మించి ఖమ్మం ముందంజలో ఉండాలని వారు చేస్తున్న సేవలకు ప్రతి ఒక్కరు సహకరించి వర్కర్స్ జవాన్ అనుభవాన్ని ఆలోచన విధానాన్ని పంచి మంచి మనసుతో పారిశుద్ధ్య విభాగాన్ని ఖమ్మం పట్టణ ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు రాకుండా ప్రతి డివిజన్ పరిశుభ్రత కోసం అవగాహన కల్పిస్తూ వేసవికాలం ఎండలు ఎక్కువగా ఉండటం వల్ల వర్కర్స్ పట్ల మంచి మనసుతో ఆలోచించి వారికి వున్న టైం ని వేస్ట్ కాకుండా ప్రతి డివిజన్ పరిశుభ్రంగా ఉండాలని అవగాహన కల్పించి ఎస్సైలకు జవాన్ లకు సహకరించి జవాన్లు వర్కర్స్ కు చెప్పే విధంగా పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఒకరికొకరు సహకారాలు అందించుకొని ఖమ్మం కార్పొరేషన్ ముందంజలో ఉండాలని కోరారు అదేవిధంగా ప్రతి డివిజన్ లో వర్కర్స్ కంటే ఎస్ఐలు జవాన్లు అటెండెన్స్ తమ్ము విషయంలో ముందు వచ్చి రాని వర్కర్స్ కోసం అవగాహన కల్పిస్తూ ప్రతిరోజు వచ్చే విధంగా చూడాలని కోరారు.

## విజయ్ శిరీష ముద్దుల కుమారుడు అన్న ప్రసన్న కార్యక్రమం

### -చిన్నారి గట్టిగుండ్ల చిన్నుని ఆశీర్వదించిన

### -రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల,డిసిసి అధ్యక్షుడు పువాళ్ళ

### -చిన్నారి చిన్ను ను ఎత్తుకొని ముద్దాడి ఆశీర్వదించిన

### -రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని నాచేపల్లి గ్రామంలో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గట్టిగుండ్ల విజయ్ – శిరీష కుమారుడు అన్న ప్రసన్న కార్యక్రమం పరలోకపు గవిని ప్రార్థన మందిరం స్థానిక సంఘ కాపరి పాస్టర్ వడ్లమూడి డేవిడ్ రాజు అధ్యక్షతన సంఘ సభ్యుల మధ్య ప్రార్థన కూడిక నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో.పాస్టర్ కె. వీరబాబు దేవుని వర్తమానం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డిసిసి అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు చిన్నారి చిన్ను ను ఎత్తుకొని నూతన వస్త్రాలను అందించి ఆశీర్వదించారు. చిన్ను ను దేవుడు ఎల్లప్పుడూ చల్లగా చూడాలని



కోరుకున్నారు. ఆయుష్షు, ఆరోగ్యాన్ని ప్రభువైన ఏసుక్రీస్తు కలుగజేసి జీవిత కాలమంతా సంతోషం కలిగిస్తూ నడిపించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నాయకుడు,పాలేరు నియోజకవర్గం సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,యువజన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు జెర్రిపోతుల అంజని,యువజన నాయకులు యాతాకుల శ్రీనాథ్,పగిడికత్తుల సుదర్శన్,పెద్దపాక ముత్తయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాయబారపు గురవయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అమలుకాని హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

**- తెలంగాణ వాణి ,తెలంగాణ ప్రజల గొంతు డిల్లీలో వినిపించాలంటే బి.ఆర్.ఎస్ పార్టీని గెలిపించండి**

**- పది ఎండ్లలో ఎండని పైర్లు ,3 నెలలో ఎండుతున్నాయి**

**- దాన్యాం కొనలేని స్థితిలో ప్రభుత్వం ఉంది, - 3 నెలలోనే మార్పు మొదలైంది**

**ముఖ్య నాయకుల సమావేశంలో బి.ఆర్.ఎస్ నాయకులు సండ్ర,తాతా,నామా,వద్దిరాజు**





**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం మాజీ ఎం.ఎల్.ఏ సండ్ర వెంకటవీరయ్య అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా మాజీ ఎంపి,బి.ఆర్.ఎస్ పార్టీ పార్లమెంటరీ నాయకులు నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మదుసూదనరావులు హజరై మాట్లాడుతూ మే 11 న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో నామా నాగేశ్వరరావు ను అత్యదిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని పార్టీ ఇచ్చిన పిలుపులో బాగంగా సత్తుపల్లి పట్టణ,మండల స్థాయి నాయకులు,కార్యకర్తల సమావేశం నిర్వహించటం జరిగిందని ,రానున్న పార్లమెంట్ ఎన్నికలలో నామాను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు.ప్రజలు మార్పు కోరుకున్నారు కనుకనే కాంగ్రెస్ పార్టీ గెలిచింది కాని ,బి.ఆర్.ఎస్ మీద వ్యతిరేకతతో కాదన్నారు. ఖమ్మం జిల్లాలో నాయకులు వలస వచ్చారంటున్నారని, అందుకే ఓడి పోయామంటున్నారని,మరి నల్గొండ, వరంగల్, కరీంనగర్ జిల్లాలో ఎవరు వలస వచ్చారని ఓడిపోయారని ప్రశ్నించారు. బి.ఆర్.ఎస్ హాయాంలో ఏ ఒక్క వరి పొలం ఎండిపోలేదని.కాంగ్రెస్ హాయంలో పాత రోజులు వస్తాయని హెచ్చరించిన ప్రజలు పెడచెవిన పెట్టారు కనుకనే ఈ రోజు బాద పడుతున్నారన్నారు.బారతదేశంలో అత్యంత శక్తివంతమైన మహిళ,మాజీ ప్రదాని ఇందిరాగాందీ ఓడిపోయిందని ,ఓటమి నుండి గుణపాఠం నేర్చుకుని ముందుకు సాగుదామన్నారు.ప్రజల నుండి వచ్చిన నాయకుడు కనుకనే సండ్ర రివ్యూ సమావేశాలు పెట్టారని.ప్రజాపక్షంలో ఉన్నవారే ప్రజా నాయకులని.లక్ష అరవై ఎనిమిది వేల ఓట్లతో నామాను గత పార్లమెంట్ ఎన్నికలలో గెలిపించుకున్నామని,తెలంగాణ తెచ్చిన పార్టీ ఎప్పటికి కనుమరుగవ్వదని, ప్రజలలో బి.ఆర్.ఎస్ కు ఆదరణ ఉందని.ప్రజల ఆశీర్వాదంతో పుంజుకుంటామన్నారు. పార్టీ నిర్మాణంలోనే లోపాలున్నాయని,త్వరలోనే పునః నిర్మాణం జరుపుకోని తిరిగి విజయం సాదిద్దామన్నారు.నామా రెండు సార్లు పార్లమెంటరీ నాయకుడిగా పని చేశారని.తెలంగాణ రాష్ట్రం కోసం మొట్టమొదటి హోర్డింగ్ పట్టిన వ్యక్తి నామా అని,తెలంగాణ కోసం పార్లమెంట్ లో కొట్లాడిన వ్యక్తి నామా అని ,నామా లాంటి వ్యక్తి అవతలి పార్టీలో ఉన్నాడా అని ప్రశ్నించారు.ప్రస్తుత కాంగ్రెస్ పార్టీలో సీటు కోసం కొట్లాటలు జరుగుతున్నాయని.ఎవరు వచ్చినా నామా ముందు దిగదుడుపేనన్నారు.రానున్న ఎన్నికలలో 9 ఎంపి సీట్లు గెలవబోతున్నామని,మరో 3 చోట్ల డీ అంటే డీ కొడతామన్నారు.నామా గెలుపులో సత్తుపల్లి నియోజకవర్గం క్రియాశీలకంగా మారుతుందన్నారు. మాజీ ఎం.ఎల్.ఏ సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ సమావేశానికి ముఖ్య నాయకులను మాత్రమే ఆహ్వానించటం జరిగిందని.అసెంబ్లీ ఎన్నికలలో టౌన్,రూరల్ లో ఏడు వేల ఓట్లు తగ్గాయని.గత ఎన్నికలలో పని చెయ్యక ఓడి పోలేదని. ఓడిపోయినా ప్రజల మద్యనే ఉన్నామని,ఓటమి నుండి గుణపాఠాలు నేర్చుకుని ముందుకు సాగి గెలుపు బాట పడదామన్నారు.అధికారం శాశ్వతం కాదని.ప్రజా సేవకు పదవి కొలమానం కాదన్నారు. రైతుబందు,విద్యుత్, త్రాగునీరు బంద్ అవుతున్నాయని.రుణమాఫి అన్నారు మర్చిపోయారని ,కొత్త ప్రభుత్వంలో కళ్యాణలక్ష్మిలో తులం బంగారం అన్నారని.గత మూడు నెలల నుండి అవి రాలేదను కాంగ్రెస్ పార్టీ తీరును ఎండగట్టారు.ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేశాం.కొందరు కపట నాటకాలు ఆడుతున్నారని,పోలీసులపై దాడులు చేపించలేదని.ఏ ఒక్క వర్గంపై కేసులు పెట్టించలేదన్నారు.నేటి ప్రభుత్వంలో రంజాన్ తోఫా లేదని,ఇఫ్తార్ విందులు లేవని, ఎన్నికల నిబందనలు ఉంటే అధికారులు ఇవ్వవచ్చు కదా అని ప్రశ్నించారు.గతంలో పాలేరు,ఖమ్మం,వైరా కంటే సత్తుపల్లి నియోజకవర్గంలో అత్యదికంగా వరి పండితే నేడు ఏ విధంగా ఉందో రైతన్నలు అర్దం చేసుకోవలన్నారు. తెలంగాణ వాణిని వినిపించే గొంతు నేడు కావాలి కనుక నామా లాంటి వ్యక్తులను గెలిపించుకోవాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవేలపై లింగపాలెం వద్ద ఎగ్జిట్ ,కల్లూరు మండలం లింగాల వద్ద ఎగ్జిట్ ఎవరు సాధించారో కాగితాలు చూస్తే అర్దమవుతుందన్నారు.బేతుపల్లిగంగారం వరకు ఫోర్ లైన్ కావాలని కేంద్ర మంత్రి గడ్కారిని కలిసి నివేదిక అందించామని.రానున్న రోజులలో కే.సి.ఆర్ తెలంగాణ రాష్ట్రానికి పెద్దన్నలా అవతరిస్తాడన్నారు.వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ అనువు కాని హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం ఒక్క సీటు ఉన్నా బి.సిలకు రాజ్యసభ అవకాశం ఇవ్వటం కే.సి.ఆర్ గొప్పతనానికి నిదర్శనమన్నారు.పది ఏండ్లు ఎటువంటి కష్టం రాకుండా, కరువు లేకుండా రాష్ట్రాన్ని పాలించిన గొప్ప నేత కే.సీ.ఆర్ అని కొనియాడారు.రాష్ట్రంలో 119 ని యోజకవర్గాలు ఉన్నా సత్తుపల్లి నియోజకవర్గ మాజీ ఎం.ఎల్.ఏ సండ్ర వెంకటవీరయ్య మాటకు కే.సి.ఆర్ విలువ ఇస్తాడని ప్రజానాడి తెలిసిన నాయకుడు సండ్ర అంటే కే.సి.ఆర్‌కు ఇష్టమన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతలకు ఎక్కువ ప్రాదాన్యతనిచ్చి నిధులు ఇచ్చిన కే.సి.ఆర్ కు పార్లమెంట్ ను గెలిపించి కానుకగా ఇచ్చి,మన గళాన్ని పార్లమెంట్ లో వినిపించుకుందామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల కోడ్ లతోనే సంవత్సర కాలన్ని గడిపి ప్రజలను మభ్య పెడుతుందన్నారు. కే.సీ.ఆర్ ప్రజల కోసం కాలు బయటపెట్టగానే కాంగ్రెస్ నాయకులకు వెన్నులో వణుకు పుట్టి హాడావుడిగా సాగు నీరు వదిలారన్నారు. బి.ఆర్.ఎస్ ఒక్కటే లోక్ సభలో ప్రజల కోసం కొట్లాడుతుందని తెలిపారు.40 రోజుల ముందు అభ్యర్దిని ప్రకటించగానే ,కాంగ్రెస్ నుండి రాహుల్ ,సోనియా,ప్రియాంక గాందీల పేర్లు వెలుగులోకి వచ్చాయని అయినా వెనకడుగు వేయని నాయకుడు నామా నాగేశ్వరరావు అన్నారు.నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పార్టీ అధినేత కే.సి.అర్ పది ఏండ్లు పాలించారని.అంతకుముందు చాలా మంది నేతలు రాష్ట్రాన్ని పాలించారని,కాని పది ఎండ్లలో కని,వినీ ఎరుగని రీతిలో అభివృద్ది ,సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణాలో అమలయ్యాయన్నారు. ఒక్క శాతం ఓటుతో మనం అధికారాన్ని కోల్పోయామని.తెలంగాణ రైతు బిడ్డగా నాకు పూర్తి అవగాహన ఉందని గత పాలకుల పాలనపై ,అనువు కాని హామీలకు ప్రజలు బోల్తాపడి,కాంగ్రెస్ పార్టీని మీదకు ఎక్కించుకున్నారన్నారు.బారతదేశంలో లేని పథకం రైతుబందని,ఆడ పిల్ల బారం కాకూడదని కళ్యాణ లక్ష్మి పథకాన్ని కే.సి.ఆర్ తెచ్చారన్నారు. అభివృద్ధి కొరకు ఆరాట పడి,పోరాడిన వ్యక్తి సండ్ర ఓడిపోవటం బాదేసిందన్నారు.ఎన్నికలలో గెలుపోటములు సహాజమని, తప్పుడు వాగ్దానాలైన 42 పేజీల హామీలు,6 గ్యారంటీలతో అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ ఎందుకు పథకాలను అమలు చెయ్యటం లేదో తెలపాలని ప్రశ్నించారు. 15 లక్షల ఎకరాలకు నీరందకు పంట దెబ్బతిన్నది.ఎకరానికి రూ.25 వేలు నష్టపరిహారం కావాలని డిమాండ్ చేస్తుంటే అధికార పక్షానికి ఉలుకు,పలుకూ లేదన్నారు. కాంగ్రెస్ వాళ్లు వచ్చి ఓటు అడిగితే 6 గ్యారంటీలు ఎమైనాయని ప్రశ్నించండన్నారు.నేను మొదటి సారి ఎం.పి అయినప్పుడు ఖమ్మం నుండి రాజమండ్రి వరకు నేషనల్ హైవే తీసుకువచ్చానని,అంతకు ముందు ఒక్క కిలో మీటర్ నేషనల్ హైవే లేదన్నారు.భద్రాచలం ,కొవ్వూరు రైల్వే లైన్ కావాలని కేంద్రానికి 120 ఉత్తరాలు రాశానన్నారు.2012 రైల్వే బడ్జెట్ లో నిధులు వచ్చినా,రాష్ట్ర విభజన జరగటంతో అది ముందుకు సాగలేదన్నారు.తన హాయంలో రూ. 10 వేల కోట్ల ప్రాజెక్టులైన రైల్వే,నేషనల్ హైవేలు మంజూరు చేయించానని .రాజకీయాల్లోకి రాకముందే ప్రజా సేవ నా తండ్రి నామా ముత్తయ్య పేరుతో ప్రారంభించానని.రానున్న ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని లోక్ సభ అభ్యర్థిని గెలిపించాలని బి.ఆర్.ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.కేంద్రం మీద పోరాడేది బి.ఆర్.ఎస్ ఎం.పిలు మాత్రమేనని ,తెలంగాణ కోసం ఒక్క రోజు కూడా బి.జే.పి,కాంగ్రెస్ ఎం.పిలు నోరెత్తలేదన్నారు.బూత్ కమిటిలు నియమించుకుని ఇంటింటికి తిరిగి ఓటు అడుగుదామని.గతంలో నాకు వచ్చిన మెజారిటీలో సింహ బాగం సత్తుపల్లి నుండే వచ్చిందని,బి.ఆర్.ఎస్ పార్టీకి బలం కార్యకర్తలేన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ గ్రందాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఎం.పి.పి దొడ్డా హైమావతి శంకర్ రావు,పట్టణ అద్యక్షుడు రఫి,మండల అద్యక్షుడు యాగంటి శ్రీను, మాజీ ఆత్మకమిటీ చైర్మన్లు శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, వనమా వాసు, మల్లూరి అంకమరాజు, దొడ్డా శంకర్ రావు, వల్లభనేని పవన్ ,కో ఆప్షన్ సభ్యులు అయూబ్ పాషా , వార్డు కౌన్సిలర్లు కంటే నాగలక్ష్మి, సదాశివునిపాలెం ఉప సర్పంచ్ కాల్నేని వెంకటేశ్వర రావు, తుంబూరు దామోదర్ రెడ్డి, పర్వతనేని వేణు.

## తాండ్ర వినోద్ రావుకు పద్మశ్రీ వనజీవి రామయ్య ఆశీస్సులు



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కి నిర్విరామ హరిత దీక్షా పరుడు పద్మశ్రీ దరిపెల్లి రామయ్య శుభాశీస్సులు అందజేశారు. శుక్రవారం ఖమ్మంలోని వినోద్ రావు క్యాంపు కార్యాలయాన్ని వనజీవి సందర్శించారు. అనంతరం వారిద్దరూ కలిసి కార్యాలయ ప్రాంగణంలో ఒక మొక్క నాటారు. ఈ సందర్భంగా తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ– కోటికి పైగా మొక్కలను నాటి వాటిని బిడ్డలవలే పెంచుతూ, వృక్షాలను రక్షిస్తే.. అవి మనల్ని రక్షస్తాయని అవిరళ ప్రచారం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచిన వనజీవి దరిపెల్లి రామయ్య జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. 84 ఏళ్ల వయసులో కూడా తాను నమ్మిన సిద్ధాంతానికి పచ్చని బాట వేస్తున్న రామయ్య కృషిని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవశ్యకత ఉందన్నారు.

## 500 మంది,నిరు పేదలకు చీరలు పంపిణీ :



**కల్లూరు సూర్య న్యూస్ ఏప్రిల్ (5) :**

తల్లిదండ్రులకు మించిన దైవం లేదని భావించి వారి తీపి జ్ఞాపకాలను ప్రతీ రోజు , ప్రతీ సంవత్సరం గుర్తు చేసుకుంటూ, ప్రతి సంవత్సరం నిరుపేదలకు ఆర్థిక సహాయంతో పాటు, వృద్ధులకు, వితంతువులకు, చీరలు పంపిణీ చేస్తున్న బీరవల్లి నరసింహ, పుల్లమ్మ దంపతుల తనయులు ప్రముఖ పారిశ్రామిక వేత్త బీరవల్లి శ్రీనివాసరావు, మండల ఎంపీపీ బీరవల్లి రఘు. తన తల్లి బీరవల్లి పుల్లమ్మ 11వ, వర్ధంతి సందర్భంగా తమ స్వగ్రామైన యర్రబోయినపల్లిలో శుక్రవారం గ్రామస్తులకు అన్నదానం తో పాటు, సుమారుగా 500 మంది వితంతువులకు ,వృద్ధులకు, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఒక వ్యక్తిని ఈ లోకానికి పరిచయం చేసేది తల్లిదండ్రులేనని, వారి రుణాన్ని ఎన్ని కోట్లు పంచిన తీర్చలేమని , వారు అన్నారు.మా జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో వారు పడ్డ శ్రమ వర్ణనాతీతం. ఉన్నతంగా ఎదిగిన వారి జ్ఞాపకాలను, మరువలేకనే, ప్రతి ఆడపడుచులో మా తల్లిని, ప్రతి వ్యక్తి లో తండ్రి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, గత 11 సంవత్సరాలుగా మాకు చేతనయినంత ఆర్థిక సహాయం తో పాటు ,నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో వారి జ్ఞాపకార్థం మరెన్నో సేవా కార్యక్రమాలను చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి వి ఎల్ నరసింహారావు, బీరవల్లి మోహన్రావు,ఆదినారాయణ, కటుకూరి వెంకటేశ్వర్లు, బీరవల్లి, కృష్ణయ్య ,బీరవల్లి భీమయ్య, గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాయల





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని బోదులబండ గ్రామంలో శుక్రవారం కాం గ్రెస్ మైనార్టీ సెల్ మండ లాధ్యక్షుడు ఖాజామియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రా యల నాగేశ్వరరావు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రంజాన్ పండుగ ప్రతీ ఒక్కరికి సకల శుభాలు కలగచేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్,కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,నాయకులు భద్రయ్య,అంజిని,వడ్డె జగన్,మేకల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు కట్టెకోల సుధాకర్,బొడ్డు బొందయ్య తదితరులు పాల్గొన్నారు.

## సెగలు రేపుతున్న సూర్యుడు..

### - హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ శాఖ, ఎల్లో అలర్ట్ జారీ



**హైదరాబాద్ -సూర్య (మేజర్ న్యూస్):**

ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల సెల్సియస్ కు పెరిగిపోవడంతో రాష్ట్రంలో భారీ ఎండలు నమోదై అవకాశం ఉన్నందున ప్రజలను హెచ్చరిస్తూ భారత వాతావరణ శాఖ తెలంగాణలో వడగాల్పులపై ఎల్లో అలర్ట్ జారీ చేసింది.వడగాల్పుల హెచ్చరికల నేపథ్యంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎండలో బయటకు రావొద్దని తెలంగాణ వైద్యారోగ్య శాఖ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. ఇక ఆల్కహాల్, టీ, కాఫీ, శీతల పానీయాలు లేదా చక్కెరతో పానీయాలకు దూరంగా ఉండాలని సూచించింది. ఎందుకంటే అవి ఎక్కువ శరీర ద్రవాలను కోల్పోవటానికి దారితీస్తాయి. ఇక కడుపు తిమ్మిరికి కారణమవుతాయి.ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అన్ని ప్రజారోగ్య కేంద్రాల్లో ప్రత్యేక పడకలు, ఐవీ ఫ్లూయిడ్స్, అవసరమైన మందులు సమకూర్చేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఏఎన్ ఎంలు, ఆశావర్కర్లు, అంగన్ వాడీ కార్యకర్తలతో ఎలాంటి అత్యవసర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు ప్రత్యేక ఏర్పాటు చేసింది తెలంగాణలోని ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.వడదెబ్బ మీ శరీర చల్లబరిచే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఆరుబయట వెళ్లాల్సి వస్తే టోపీ, సన్ గ్లాసెస్ ధరించడం మరిచిపోవద్దు. బయటకు వెళ్ళడానికి 30 నిమిషాల ముందే లోషన్ ను రాసుకోవాలి. దీంతో కొంత ఎండ బారి నుంచి కాపాడుకోవచ్చు. ఇక కార్లలో పిల్లలను ఒంటరిగా విడిచిపెట్టవద్దు. కిటికీలు తెరిచి ఉన్నప్పటికీ కార్లలో ఉష్ణోగ్రతలకు త్వరగా వేడెక్కుతాయి. పార్క్ చేసిన కారులో ఎవరైనా ఉంటే వడదెబ్బకు గురయ్యే లేదా చనిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి కనీస జాగ్రత్తలు తప్పనిసరి అని అంటున్నారు అధికారులు.

# శాంతి స్వరూప్‌కు ఘన నివాళి

### -ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో తొలి తరం న్యూస్ రీడర్ కు జర్నలిస్టుల అంజలి



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**

దూరదర్శన్ తెలుగు తొలి తరం న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ మృతి పట్ల జర్నలిస్టులు ఘన నివాళులు అర్పించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఆనాటి బుల్లితెర న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ చిత్రపటానికి ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, పలువురు జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దూరదర్శన్ ఛానల్ తెలుగులో వార్తలు చదివిన తొలి తరం న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని, ఆయన చూపిన మార్గం నేటి జర్నలిజానికి మార్గదర్శకమని కొనియాడారు. భవిష్యత్ తరాలకు గుర్తుండే మహోన్నత వ్యక్తి శాంతి స్వరూప్ అని, ఆయన కుటుంబ సభ్యులకు తీవ్ర ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం మాట్లాడుతూ శాంతి స్వరూప్ ఆనాడు న్యూస్ రీడర్ గా మంచి గుర్తింపు సంపాదించారని, ఆయన భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు. శాంతి స్వరూప్ మృతి పట్ల జర్నలిస్టులు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారులి.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి జీవన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు టి. ఎస్. చక్రవర్తి, వెంకటకృష్ణ, పానకాలరావు, తెలుగు ప్రభ శ్రీనివాస్, యాదగిరి, రాజు హెూలీ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్‌ఎల్‌ఆర్ కు 31 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక




**సూర్య (మేజర్ న్యూస్):**

విద్యార్థి దశలోనే ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చు కోవాలని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో ఎక్స్.ఎల్.ఆర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలకు ముఖ్య అతిధిగా హాజరైన కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ గ్లోబలైజేషన్ దృష్ట్యా ప్రపంచ పోకడలను అనుసరించి ఉన్నత ప్రమాణాలను పెంపొందించుకోవాలని సూచించారు.ఎక్స్.ఎల్.ఆర్ వంటి ప్రముఖ కంపెనీలో తమ విద్యార్థులు 31 మంది ఎంపిక అవ్వడం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి హర్షం వ్యక్తం చేసారు. మూడు దశలలో నిర్వహించిన ఈ నియామకాలలో 258 మంది విద్యార్థులు పాల్గొనగా ఆప్టిట్యూడ్ పరీక్ష ద్వారా 124 మంది విద్యార్థులు గ్రూప్ డిస్కషన్కు అర్హత సాధించారు. కాగా హెచ్.ఆర్ కు 78 మంది అర్హులు అవ్వగా చివరకు 31 మందిని ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఈ వార్షిక సంవత్సరంలో ఇప్పటికి 352 మంది విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించామని వారు తెలిపారు.సాఫ్ట్వేర్ టెస్టింగ్ మరియు డెవలపర్ ఉద్యోగాలకు నిర్వహించిన ఈ ప్రాంగణ నియామకానికి అర్హత సాధించిన వారికి వార్షిక ఆదాయంగ 3.5 - 6.0 లక్షలు అందుతుందని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్కుమార్ తెలిపారు. రానున్న రోజులలో మరిన్ని నియామకాలను నిర్వహించి తమ కళాశాల విద్యనభ్యసించిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగాన్ని కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్స్.ఎల్. ఆర్ సీనియర్ హెచ్.ఆర్. అవినాష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాఎఎ కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పదంగా జొమాటో డెలివరీ బాయ్..

### -డౌటు వచ్చి బ్యాగ్ చెక్ చేయగా షాకైన పోలీసులు!

**హైదరాబాద్ -సూర్య (మేజర్ న్యూస్):**

లోక్ సభ ఎన్నికల కారణంగా హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులు వివిధ ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మర చేస్తున్న విషయం తెలిసిందే. అయితే సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న లక్షల రూపాయల సొమ్మును పట్టుకున్నారు.ఇటీవల తనిఖీల్లో జొమాటో బాయ్ వద్ద భారీగా నగదును గుర్తించినట్టు పోలీసులు తెలిపారు. హైదరాబాద్ లోని ఆసిఫ్ నగర్ అమృత వైన్స్ సమీపంలో సరైన పత్రాలు లేకుండా పెద్ద మొత్తంలో నగదు తరలిస్తున్న వ్యక్తిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు జొమాటో డెలివరీ బాయ్ గుబాల నాగార్జున (30) అని తెలుసుకొని పోలీసులు షాకయ్యారు. అతని రూ.14 లక్షలు స్వాధీనం చేసుకున్నారు.ఏపీలోని కడపకు చెందిన నాగార్జున బతుకుదెరువు కోసం హైదరాబాద్ వచ్చి హైదరాబాద్ లోని శేరిలింగంపల్లిలో నివాసం ఉంటున్నాడు. జొమాటో కంపెనీలో డెలివరీ బాయ్ గా పనిచేయడం ప్రారంభించాడు. అయితే అతనికి అంతకుముందే మస్తాన్ వలీ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. వీరిద్దరికి కువైట్ లో పరిచేయం ఏర్పడింది. 2024 ఫిబ్రవరిలో




ఇండియాకు తిరిగి వచ్చిన నాగార్జున హైదరాబాద్లోని జొమాటో కంపెనీలో డెలివరీ బాయ్ గా పనిచేస్తు న్నాడుమస్తాన్ వలీ తన మొబైల్ ఫోన్ లో నాగార్జునకు ఫోన్ చేసి మంగళ్ హాట్ లోని ప్లైవుడ్ స్టోర్ నుంచి కొంత నగదు తీసుకురావాలని, మంచి కమీషన్ ఇస్తానని చెప్పాడు. మస్తాన్ ఆదేశాల మేరకు నాగార్జున బాలాజీ ప్లైవుడ్ షాపుకు వెళ్లి రూ.14 లక్షల నగదును తీసుకున్నాడు. నాగార్జున తిరిగి వచ్చి అమృత వైన్ షాప్, మల్లపల్లి సర్కిల్, ఆసిఫ్ నగర్ వద్దకు వెళ్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకుని నగదును స్వాధీనం చేసుకున్నారు. అంతేకాదు.. భారీగా నగదు తరలిస్తున్న నూర్ మహ్మద్, ఫైజల్ మాలిక్ అనే ఇద్దరు వ్యక్తులను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. 20 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. నూర్ మహ్మద్, ఫైజల్ మాలిక్ సికింద్రాబాద్ సీటీసీలో కంప్యూటర్ స్క్రాప్ బిజినెస్, ఎల్ఈడీ టీవీ బిజినెస్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఇవేకాకుండా పలు కేసుల్లో పోలీసులు భారీగా అక్రమ డబ్బును సీజ్ చేశారు.